92. [*] మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు (అల్లాహ్‌మార్గంలో) ఖర్చుపెట్టనంత వరకు మీరు పుణ్యాత్ములు (ధర్మనిష్ఠాపరులు) కాలేరు.[52] మరియు మీరు ఏమి ఖర్చుపెట్టినా అది అల్లాహ్‌కు తప్పక తెలుస్తుంది.

لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ ۬ؕ
وَمَا تُنْفِقُوْا مِنْ شَیْءٍ فَاِنَّ اللّٰهَ بِهٖ عَلِیْمٌ ﴿٩٢﴾

93. (*) ఆహార పదార్థాలన్నీ ఇస్రాయీ'ల్ సంతతి వారికి ధర్మసమ్మతమైనవిగానే ఉండేవి. కాని, తౌరాత్ అవతరణకు పూర్వం ఇస్రాయీ'ల్ (య'అఖూబ్) తనకుతాను కొన్నివస్తువులను నిషేధించుకున్నాడు. వారితో ఇట్లను: "మీరు సత్యవంతులే అయితే, తౌరాత్‌ను తీసుకొనిరండి మరియు దానిని చదవండి."[53]

كُلُّ الطَّعَامِ كَانَ حِلًّا لِّبَنِیْۤ اِسْرَآءِیْلَ اِلَّا مَا
حَرَّمَ اِسْرَآءِیْلُ عَلٰی نَفْسِهٖ مِنْ قَبْلِ اَنْ تُنَزَّلَ
التَّوْرٰىةُ ؕ قُلْ فَاْتُوْا بِالتَّوْرٰىةِ فَاتْلُوْهَاۤ اِنْ
كُنْتُمْ صٰدِقِیْنَ ﴿٩٣﴾

94. కావున దీని తర్వాత కూడా ఎవడైనా అబద్ధాన్ని కల్పించి దానిని అల్లాహ్‌కు ఆపాదిస్తే, అలాంటి వారు, వారే దుర్మార్గులు.

فَمَنِ افْتَرٰی عَلَی اللّٰهِ الْكَذِبَ مِنْ بَعْدِ ذٰلِكَ
فَاُولٰٓىِٕكَ هُمُ الظّٰلِمُوْنَ ﴿٩٤﴾

95. ఇలా అను: "అల్లాహ్ సత్యం పలికాడు. కనుక మీరు ఏకైక దైవసిద్ధాంతం (సత్యధర్మం) అయిన ఇబ్రాహీమ్ ధర్మాన్నే అనుసరించండి. మరియు అతను అల్లాహ్‌కు సాటి కల్పించే వాడు (ముష్రిక్) కాడు."

قُلْ صَدَقَ اللّٰهُ ۫ فَاتَّبِعُوْا مِلَّةَ اِبْرٰهِیْمَ حَنِیْفًا ؕ وَمَا
كَانَ مِنَ الْمُشْرِكِیْنَ ﴿٩٥﴾

96. నిశ్చయంగా, మానవజాతి కొరకు మొట్టమొదట నియమించబడిన (ఆరాధనా) గృహం బక్కా(మక్కా)లో ఉన్నదే, శుభాలతో నిండినది

اِنَّ اَوَّلَ بَیْتٍ وُّضِعَ لِلنَّاسِ لَلَّذِیْ بِبَكَّةَ مُبٰرَكًا
وَّهُدًی لِّلْعٰلَمِیْنَ ﴿٩٦﴾

---

52. ఏ వస్తువు దానం చేసినా పుణ్యం దొరుకుతుంది. కాని తనకు నచ్చిన వస్తువులలో నుండి దానం చేస్తే దానికి ఎంతో గొప్పపుణ్యం లభిస్తుంది. దానానికి పేదవారైన దగ్గరి బంధువులు ఎవరినైతే పోషించడం విధికాదో వారు ఎక్కువ హక్కుదారులు. ఇంకా చూడండి, **2:177**.

53. ఇబ్రాహీమ్ ('అ.స.) ధర్మంలో ఒంటె మాంసం మరియు దాని పాలు 'హరాం కావు. కాని ఇస్రాయీ'ల్(య'అఖూబ్'అ.స.) తానే స్వయంగా వీటిని 'హరాం చేసుకున్నాడు. తౌరాత్ మూసా ('అ.స.)పై అవతరింపజేయబడింది. అది య'అఖూబ్ ('అ.స.) గతించిన ఎన్నో సంవత్సరాల తర్వాత అవతరింపజేయబడింది. కావున ఇక్కడ అల్లాహ్ (సు.తా.) ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాడు. మరియు తౌరాత్‌లో 'హరాం చేయబడిన వస్తువులు, యూదులు చేసిన దుర్మార్గాలకు ఫలితంగా 'హరాం చేయబడ్డాయి. అవి ఇబ్రాహీం ('అ.స.) కాలంలో 'హరాం చేయబడలేదు. చూడండి, **4:160** మరియు **6:146**, (అయ్‌సర్ అత్-తఫాసీర్).

సమస్తలోకాల ప్రజలకు మార్గదర్శకత్వాన్ని ప్రసాదించేది.[54]

97. అందులో స్పష్టమైన సంకేతాలు ఉన్నాయి. ఇబ్రాహీమ్ నిలిచినస్థలం ఉంది. మరియు దానిలో ప్రవేశించినవాడు అభయం (రక్షణ) పొందుతాడు.[55] మరియు అక్కడికి పోవటానికి, శక్తిగల వారికి ఆ గృహయాత్ర ('హిజ్జుల్ బైత్) అల్లాహ్ (ప్రసన్నత) కొరకు చేయటం, విధిగా చేయబడింది.[56] ఎవరు దీనిని తిరస్కరిస్తారో! వారు నిశ్చయంగా, అల్లాహ్ సమస్తలోకాల వారి అవసరంలేని స్వయం సమృద్ధుడు (అని తెలుసుకోవాలి).

فِيهِ ءَايَٰتٌۢ بَيِّنَٰتٌ مَّقَامُ إِبْرَٰهِيمَ ۖ وَمَن دَخَلَهُۥ كَانَ ءَامِنًا ۗ وَلِلَّهِ عَلَى ٱلنَّاسِ حِجُّ ٱلْبَيْتِ مَنِ ٱسْتَطَاعَ إِلَيْهِ سَبِيلًا ۚ وَمَن كَفَرَ فَإِنَّ ٱللَّهَ غَنِىٌّ عَنِ ٱلْعَٰلَمِينَ ﴿٩٧﴾

98. ఇలా అను: "ఓ గ్రంథప్రజలారా! మీరు అల్లాహ్ సందేశాలను ఎందుకు తిరస్కరిస్తున్నారు? మరియు మీరు చేసే కర్మ లన్నింటికీ అల్లాహ్ సాక్షిగా[57] ఉన్నాడు!"

قُلْ يَٰٓأَهْلَ ٱلْكِتَٰبِ لِمَ تَكْفُرُونَ بِـَٔايَٰتِ ٱللَّهِ وَٱللَّهُ شَهِيدٌ عَلَىٰ مَا تَعْمَلُونَ ﴿٩٨﴾

---

54. చూడండి, **2:125**. మక్కాలోని క'అబహ్ పవిత్ర గృహాన్ని ఇబ్రాహీమ్ ('అ.స.) - ఇస్మా'యీల్ ('అ.స.) సహాయంతో - అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞానుసారంగా నిర్మించారు. ఇది జెరూసలంలోని సులైమాన్ ('అ.స.) నిర్మించిన - బైతుల్ మ'ఖ్దిస్ (పవిత్ర గృహం) కంటే ఎంతో ప్రాచీనమైన ఆరాధనా గృహం. కావున ము'హమ్మద్ ('స'అస) - అల్లాహుతా'ఆలా ఆజ్ఞతో నమా'జ్ చేసేటప్పుడు తమ ముఖాన్ని క'అబహ్ ('హరమ్) వైపునకు చేయగోరారు. ఇది మానవజాతి కొరకు నిర్మించబడిన మొట్టమొదటి ఆరాధనాలయం.

55. 'హరమ్ సరిహద్దులలో యుద్ధం, హత్య, వేటాడటం మరియు చెట్లను కోయటం కూడా నిషేధింపబడ్డాయి. (స'హీ'హ్ బు'ఖారీ మరియు స'హీ'హ్ ముస్లిం).

56. ముస్లింలకు ఎవరైతే ఆరోగ్యవంతులైఉండి 'హజ్జ్ చేయటానికి కావలసిన ఖర్చులు భరించగలిగి వుండి, శాంతియుతంగా ఎలాంటి ధన, ప్రాణ హాని లేకుండా 'హజ్జ్‌కు పోగలరో, వారి కొరకు వారి జీవితంలో ఒక్కసారి 'హజ్జ్ యాత్రకు పోవటం విధిగా చేయబడింది, (ఇబ్నె-కసీ'ర్). చూడండి, 'స.బు'ఖారీ, పుస్తకం-**2**, అధ్యాయం-**1**; 'స. ముస్లిం పుస్తకం-**1**, అధ్యాయం-**52**.

57. షహీదున్ (అష్-షహీదు-**51**): ***All-Witness,*** సర్వసాక్షి. The Omniscient. He from whose knowledge nothing is hidden. అన్నీ ఎరిగిన, తన జ్ఞానంతో ప్రతిచోట ఉండేవాడు. చూడండి, **5:117, 58:6**.

قُلْ يَٰٓأَهْلَ ٱلْكِتَٰبِ لِمَ تَصُدُّونَ عَن سَبِيلِ ٱللَّهِ مَنْ
ءَامَنَ تَبْغُونَهَا عِوَجًا وَأَنتُمْ شُهَدَآءُ ۗ وَمَا ٱللَّهُ
بِغَٰفِلٍ عَمَّا تَعْمَلُونَ ٩٩

99. ఇంకా ఇలా అను: ''ఓ గ్రంథప్రజలారా! మీరు దానికి (సత్యమార్గానికి) సాక్ష్యులుగా ఉండి కూడా అది వక్రమార్గమని చూపదలచి, విశ్వసించిన వారిని అల్లాహ్ మార్గంపై నడవ కుండా ఎందుకు ఆటంకపరుస్తున్నారు?[58] మరియు అల్లాహ్‌మీ కర్మలపట్ల నిర్లక్ష్యంగా లేడు.''

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِن تُطِيعُوا۟ فَرِيقًا مِّنَ ٱلَّذِينَ
أُوتُوا۟ ٱلْكِتَٰبَ يَرُدُّوكُم بَعْدَ إِيمَٰنِكُمْ كَٰفِرِينَ ١٠٠

100. ఓ విశ్వసించిన ప్రజలారా! మీరు గ్రంథ ప్రజలలో కొందరి మాటలు విని వారిని అనుసరిస్తే! వారు మిమ్మల్ని, విశ్వసించిన తరువాత కూడా సత్యతిరస్కారులుగా మార్చివేస్తారు.

وَكَيْفَ تَكْفُرُونَ وَأَنتُمْ تُتْلَىٰ عَلَيْكُمْ ءَايَٰتُ ٱللَّهِ
وَفِيكُمْ رَسُولُهُۥ ۗ وَمَن يَعْتَصِم بِٱللَّهِ فَقَدْ هُدِىَ إِلَىٰ
صِرَٰطٍ مُّسْتَقِيمٍ ١٠١

101. మరియు అల్లాహ్ సందేశాలు మీకు చదివి వినిపించబడుతూ ఉన్నప్పుడు మరియు ఆయన సందేశహరుడు మీలో ఉన్నప్పుడు; మీరు ఎలా సత్య తిరస్కారులు కాగలరు? మరియు మీలో ఎవడు స్థిరంగా అల్లాహ్‌ను ఆశ్రయిస్తాడో, అతడు నిశ్చయంగా, ఋజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం పొందినవాడే!

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱتَّقُوا۟ ٱللَّهَ حَقَّ تُقَاتِهِۦ
وَلَا تَمُوتُنَّ إِلَّا وَأَنتُم مُّسْلِمُونَ ١٠٢

102. ఓ విశ్వసించిన ప్రజలారా! మీరు కర్తవ్యపాలనగా అల్లాహ్‌యందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు మీరు అల్లాహ్‌కు విధేయులుగా (ముస్లింలుగా) ఉన్న స్థితిలో తప్ప మరణించకండి!

وَٱعْتَصِمُوا۟ بِحَبْلِ ٱللَّهِ جَمِيعًا وَلَا تَفَرَّقُوا۟ ۚ وَٱذْكُرُوا۟
نِعْمَتَ ٱللَّهِ عَلَيْكُمْ إِذْ كُنتُمْ أَعْدَآءً فَأَلَّفَ بَيْنَ
قُلُوبِكُمْ فَأَصْبَحْتُم بِنِعْمَتِهِۦٓ إِخْوَٰنًا وَكُنتُمْ عَلَىٰ شَفَا
حُفْرَةٍ مِّنَ ٱلنَّارِ فَأَنقَذَكُم مِّنْهَا ۗ كَذَٰلِكَ يُبَيِّنُ
ٱللَّهُ لَكُمْ ءَايَٰتِهِۦ لَعَلَّكُمْ تَهْتَدُونَ ١٠٣

103. మీరందరూ కలసి అల్లాహ్ త్రాడు (ఖుర్ఆన్)ను గట్టిగా పట్టుకోండి. మరియు విభేదాలలోపడకండి.[59] అల్లాహ్ మీయెడల చూపిన అనుగ్రహాలను జ్ఞాపకంచేసుకోండి; మీరు ఒకరికొకరు శత్రువులుగా ఉండేవారు, ఆయన మీ

---

58. చూడండి, 2:42.

59. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: ''యూదులు 71 తెగలుగా, క్రైస్తవులు 72 తెగలుగా విభజింప బడ్డారు. కాని నా సమాజం వారు 73 తెగలుగా విభజింపబడతారు. వారిలో ఒక్కతెగ తప్ప అందరూ నరకంలో పడవేయబడతారు. ఆ ఒక్కతెగ ఎవరంటే, ఏ విధానంపై నేను మరియు నా 'స'హాబా (ర'ది.'అన్హుమ్) ఉన్నామో దానిని అనుసరించేవారు. అంటే ఖుర్ఆన్ మరియు దైవప్రవక్త ('స'అస) యొక్క సున్నత్‌పై అమలు చేసేవారు.'' (తిర్మిజీ', ఇబ్నె-మాజా, అబూ-దావూద్).

హృదయాలను కలిపాడు. ఆయన అనుగ్రహంవల్లనే మీరు పరస్పరం సోదరు లయ్యారు. మరియు మీరు అగ్ని గుండం ఒడ్డున నిలబడినప్పుడు ఆయన మిమ్మల్ని దానినుండి రక్షించాడు. ఈ విధంగా అల్లాహ్ తన సూచనలను మీకు స్పష్టం చేస్తున్నాడు, బహుశా మీరు మార్గదర్శకత్వం పొందుతారని!

104. మీలో ఒక వర్గం, (ప్రజలను) మంచి మార్గం వైపునకు పిలిచేదిగా, ధర్మాన్ని (మంచిని) ఆదేశించేదిగా (బోధించేదిగా) మరియు అధర్మాన్ని (చెడును) నిషేధించేదిగా (నిరోధించేదిగా)ఉండాలి.[60] మరియు అలాంటి వారు, వారే సాఫల్యం పొందేవారు.

وَلۡتَكُن مِّنكُمۡ أُمَّةٞ يَدۡعُونَ إِلَى ٱلۡخَيۡرِ وَيَأۡمُرُونَ بِٱلۡمَعۡرُوفِ وَيَنۡهَوۡنَ عَنِ ٱلۡمُنكَرِۚ وَأُوْلَٰٓئِكَ هُمُ ٱلۡمُفۡلِحُونَ ١٠٤

105. స్పష్టమైన ఉపదేశాలను పొందిన తరువాత కూడా ఎవరైతే, (వేర్వేరు తెగలుగా) చీలిపోయారో మరియు విభేదాలకు గురిఅయ్యారో, వారిమాదిరిగా మీరూకావద్దు.[61] మరియు అలాంటి వారికి ఘోరశిక్ష ఉంటుంది.

وَلَا تَكُونُواْ كَٱلَّذِينَ تَفَرَّقُواْ وَٱخۡتَلَفُواْ مِنۢ بَعۡدِ مَا جَآءَهُمُ ٱلۡبَيِّنَٰتُۚ وَأُوْلَٰٓئِكَ لَهُمۡ عَذَابٌ عَظِيمٞ ١٠٥

106. ఆ (తీర్పు) దినమున కొందరి ముఖాలు (సంతోషంతో) ప్రకాశిస్తూ ఉంటాయి. మరికొందరి ముఖాలు (దుఃఖంతో) నల్లబడిఉంటాయి. ఇక ఎవరి ముఖాలు నల్లబడిఉంటాయో వారితో: "మీరు విశ్వసించిన తరువాత సత్యతిరస్కారులు అయ్యారు కదా? కాబట్టి మీరు సత్యాన్ని తిరస్కరించినందుకు ఈ శిక్షను అనుభవించండి." (అని అనబడుతుంది).

يَوۡمَ تَبۡيَضُّ وُجُوهٞ وَتَسۡوَدُّ وُجُوهٞۚ فَأَمَّا ٱلَّذِينَ ٱسۡوَدَّتۡ وُجُوهُهُمۡ أَكَفَرۡتُم بَعۡدَ إِيمَٰنِكُمۡ فَذُوقُواْ ٱلۡعَذَابَ بِمَا كُنتُمۡ تَكۡفُرُونَ ١٠٦

107. ఇక ఎవరి ముఖాలు ప్రకాశిస్తూ ఉంటాయో, వారు అల్లాహ్ కారుణ్యం (స్వర్గం)లో ఉంటారు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

وَأَمَّا ٱلَّذِينَ ٱبۡيَضَّتۡ وُجُوهُهُمۡ فَفِي رَحۡمَةِ ٱللَّهِۖ هُمۡ فِيهَا خَٰلِدُونَ ١٠٧

---

60. ఇటువంటి వాక్యానికి చూడండి, **3:110, 114, 9:71, 112** మరియు **22:41**.

61. యూదులు మరియు క్రైస్తవుల మాదిరిగా చూడండి, **6:159**.

108. (ఓ ప్రవక్తా!) ఇవి అల్లాహ్ సూక్తులు (ఆయాత్) మేము వాటిని యథాతథంగా నీకు వినిపిస్తున్నాము. మరియు అల్లాహ్ సర్వ లోకాల వారికి అన్యాయం చేయగోరడు.

تِلْكَ آيَاتُ اللَّهِ نَتْلُوهَا عَلَيْكَ بِالْحَقِّ ۗ وَمَا اللَّهُ يُرِيدُ ظُلْمًا لِّلْعَالَمِينَ ١٠٨

109. మరియు ఆకాశాలలో ఉన్నదంతా మరియు భూమిలో ఉన్నదంతా అల్లాహ్‌కే చెందుతుంది. మరియు వ్యవహారాలన్నీ (తీర్పు కొరకు) అల్లాహ్ వైపునకే మరలింపబడతాయి.

وَلِلَّهِ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ ۚ وَإِلَى اللَّهِ تُرْجَعُ الْأُمُورُ ١٠٩

110. మీరే (విశ్వాసులే) మానవజాతి (హితం) కొరకు నిలబెట్టబడిన ఉత్తమ సమాజం వారు. మీరు ధర్మాన్ని ఆదేశించే (బోధించే) వారు మరియు అధర్మాన్ని నిషేధించే (నిరోధించే) వారు మరియు మీరు అల్లాహ్ యందు విశ్వాసం కలిగి ఉన్నవారు.[62] మరియు ఒకవేళ గ్రంథ ప్రజలు విశ్వసిస్తే, వారికే మేలైఉండేది. వారిలో కొందరు విశ్వాసులు కూడా ఉన్నారు.[63] కాని అత్యధికులు అవిధేయులే (ఫాసిఖూన్).

كُنتُمْ خَيْرَ أُمَّةٍ أُخْرِجَتْ لِلنَّاسِ تَأْمُرُونَ بِالْمَعْرُوفِ وَتَنْهَوْنَ عَنِ الْمُنكَرِ وَتُؤْمِنُونَ بِاللَّهِ ۗ وَلَوْ آمَنَ أَهْلُ الْكِتَابِ لَكَانَ خَيْرًا لَّهُم ۚ مِّنْهُمُ الْمُؤْمِنُونَ وَأَكْثَرُهُمُ الْفَاسِقُونَ ١١٠

111. వారు మిమ్మల్ని కొంతవరకు బాధించటం తప్ప, మీకు ఏ విధమైన హాని కలిగించ జాలరు. మరియు వారు మీతో యుద్ధం చేసినట్లయితే, మీకు వీపు చూపించి పారిపోతారు, తరువాత వారికెలాంటి సహాయం లభించదు.

لَن يَضُرُّوكُمْ إِلَّا أَذًى ۖ وَإِن يُقَاتِلُوكُمْ يُوَلُّوكُمُ الْأَدْبَارَ ثُمَّ لَا يُنصَرُونَ ١١١

112. వారు ఎక్కడున్నా, అవమానానికే గురి చేయబడతారు, అల్లాహ్ శరణులోనో లేక మానవుల అభయంలోనో ఉంటేనేతప్ప; వారు అల్లాహ్ ఆగ్రహానికి గురిఅయ్యారు మరియు వారు అధోగతికిచేరారు. ఇది వారు అల్లాహ్ సూచనలను తిరస్కరించినందుకు మరియు అన్యాయంగా ప్రవక్తలను చంపినందుకు. ఇది వారి ఆజ్ఞోల్లంఘన మరియు హద్దులుమీరి ప్రవర్తించిన దాని

ضُرِبَتْ عَلَيْهِمُ الذِّلَّةُ أَيْنَ مَا ثُقِفُوا إِلَّا بِحَبْلٍ مِّنَ اللَّهِ وَحَبْلٍ مِّنَ النَّاسِ وَبَاءُوا بِغَضَبٍ مِّنَ اللَّهِ وَضُرِبَتْ عَلَيْهِمُ الْمَسْكَنَةُ ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ كَانُوا يَكْفُرُونَ بِآيَاتِ اللَّهِ وَيَقْتُلُونَ الْأَنبِيَاءَ بِغَيْرِ حَقٍّ ۚ ذَٰلِكَ بِمَا عَصَوا وَّكَانُوا يَعْتَدُونَ ١١٢

---

62. అబూహురైరా కథనం: "మీరే (సత్యధర్మమైన ఇస్లాంను మరియు దైవప్రవక్త 'స'అస సున్నతులను అనుసరించే వారే), ఉత్తమమైన మానవసమాజానికి చెందినవారు." ('స.బు'ఖారీ పుస్తకం-**6**, 'హదీస్' నం. **80**).

63. 'అబ్దుల్లాహ్ బిన్-సల్లాం (ర'ది.'అ.) వంటి వారు.

పర్యవసానం.[64] (1/8)

لَيْسُوْا سَوَآءً ۗ مِنْ اَهْلِ الْكِتٰبِ اُمَّةٌ قَآئِمَةٌ
يَّتْلُوْنَ اٰيٰتِ اللّٰهِ اٰنَآءَ الَّيْلِ وَهُمْ
يَسْجُدُوْنَ ﴿١١٣﴾

113. * వారందరూ ఒకేరకమైన వారు కారు. గ్రంథ ప్రజలలో కొందరు సరైన మార్గంలో ఉన్న వారున్నారు; వారు రాత్రి వేళలందు అల్లాహ్ సూక్తులను (ఆయాత్‌లను) పఠిస్తుంటారు మరియు సాష్టాంగం (సజ్దా) చేస్తుంటారు.

يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ وَيَاْمُرُوْنَ
بِالْمَعْرُوْفِ وَيَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ وَيُسَارِعُوْنَ
فِى الْخَيْرٰتِ ۗ وَاُولٰٓئِكَ مِنَ الصّٰلِحِيْنَ ﴿١١٤﴾

114. వారు అల్లాహ్‌ను మరియు అంతిమ దినాన్ని విశ్వసిస్తారు. మరియు ధర్మాన్ని ఆదేశిస్తారు (బోధిస్తారు) మరియు అధర్మాన్ని నిషేధిస్తారు (నిరోధిస్తారు) మరియు మంచి పనులు చేయటంలో పోటీపడతారు మరియు ఇలాంటి వారే సత్పురుషులలోని వారు.

وَمَا يَفْعَلُوْا مِنْ خَيْرٍ فَلَنْ يُّكْفَرُوْهُ ۗ
وَاللّٰهُ عَلِيْمٌۢ بِالْمُتَّقِيْنَ ﴿١١٥﴾

115. మరియు వారు ఏ మంచిపని చేసినా అది వృథాచేయబడదు. మరియు దైవభీతి గలవారెవరో అల్లాహ్‌కు బాగా తెలుసు.[65]

اِنَّ الَّذِيْنَ كَفَرُوْا لَنْ تُغْنِىَ عَنْهُمْ اَمْوَالُهُمْ وَلَآ
اَوْلَادُهُمْ مِّنَ اللّٰهِ شَيْـًٔا ۗ وَاُولٰٓئِكَ اَصْحٰبُ النَّارِ ۚ
هُمْ فِيْهَا خٰلِدُوْنَ ﴿١١٦﴾

116. నిశ్చయంగా, సత్యతిరస్కారానికి పాల్పడిన వారికి, వారి సంపదగానీ, వారి సంతానంగానీ, అల్లాహ్‌ముందు ఏమీ పనికిరావు. మరియు అలాంటివారు నరకాగ్ని వాసులే. అందు వారు శాశ్వతంగా ఉంటారు.

مَثَلُ مَا يُنْفِقُوْنَ فِىْ هٰذِهِ الْحَيٰوةِ الدُّنْيَا كَمَثَلِ
رِيْحٍ فِيْهَا صِرٌّ اَصَابَتْ حَرْثَ قَوْمٍ ظَلَمُوْٓا
اَنْفُسَهُمْ فَاَهْلَكَتْهُ ۗ وَمَا ظَلَمَهُمُ اللّٰهُ وَلٰكِنْ
اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ﴿١١٧﴾

117. వారు ఈ ఇహలోక జీవితంలో చేస్తున్న ధనవ్యయాన్ని, తమకు తాము అన్యాయం చేసుకున్నవారి పొలాలపై వీచి వాటిని సమూలంగా నాశనంచేసే, మంచు గాలితో పోల్చవచ్చు. మరియు అల్లాహ్ వారి కెలాంటి అన్యాయం చేయలేదు. కానీ వారే తమకుతాము అన్యాయం చేసుకున్నారు.[66]

---

64. ఇది యూదులను గురించి చెప్పబడింది.

65. చూడండి, **3:199**.

66 . సత్యతిరస్కారుల దానధర్మాలుగానీ, పుణ్యకార్యాలుగానీ వారికి పరలోక జీవితంలో ఏ విధంగాను పనికిరావు ఎందుకంటే విశ్వాసంలేని దానాలు ఫలించవు. మోక్షానికి మూలం విశ్వాసమే. చూడండి, **3:85**.

118. ఓ విశ్వాసులారా! మీరు మీ వారిని (విశ్వాసులను) తప్ప ఇతరులను మీ సన్నిహిత స్నేహితులుగా చేసుకోకండి. వారు మీకు హానికలిగించే ఏ అవకాశాన్నైనా ఉపయోగించుకోవటానికి వెనుకాడరు. వారు మిమ్మల్ని ఇబ్బందిలో చూడగోరుతున్నారు. మరియు వారి ఈర్ష్య వారి నోళ్ళనుండి బయటపడుతున్నది, కాని వారి హృదయాలలో దాచుకున్నది దానికంటే తీవ్రమైనది. వాస్తవానికి మేము ఈ సూచనలను మీకు స్పష్టంచేశాము. మీరు అర్థంచేసుకోగలిగితే (ఎంతబాగుండేది)![67]

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تَتَّخِذُوا۟ بِطَانَةً مِّن
دُونِكُمْ لَا يَأْلُونَكُمْ خَبَالًا وَدُّوا۟ مَا عَنِتُّمْ قَدْ
بَدَتِ ٱلْبَغْضَآءُ مِنْ أَفْوَٰهِهِمْ وَمَا تُخْفِى صُدُورُهُمْ
أَكْبَرُ ۚ قَدْ بَيَّنَّا لَكُمُ ٱلْءَايَٰتِ ۖ إِن كُنتُمْ تَعْقِلُونَ ١١٨

119. అవును! మీరైతే వారిని ప్రేమిస్తున్నారు. కాని వారు మిమ్మల్ని ప్రేమించటం లేదు. మరియు మీరు దివ్యగ్రంథాలన్నింటినీ విశ్వసిస్తున్నారు. వారు మీతో కలసినపుడు: "మేము విశ్వసించాము." అని అంటారు. కాని వేరుగా ఉన్నప్పుడు, మీఎడల ఉన్న క్రోధావేశం వల్ల తమ వ్రేళ్ళను కొరుక్కుంటారు. వారితో: "మీ క్రోధావేశంలో మీరే మాడిచావండి, నిశ్చయంగా, హృదయాలలో దాగి ఉన్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు." అని అను.

هَٰٓأَنتُمْ أُو۟لَآءِ تُحِبُّونَهُمْ وَلَا يُحِبُّونَكُمْ وَتُؤْمِنُونَ
بِٱلْكِتَٰبِ كُلِّهِۦ وَإِذَا لَقُوكُمْ قَالُوٓا۟ ءَامَنَّا وَإِذَا خَلَوْا۟
عَضُّوا۟ عَلَيْكُمُ ٱلْأَنَامِلَ مِنَ ٱلْغَيْظِ ۚ قُلْ مُوتُوا۟
بِغَيْظِكُمْ ۗ إِنَّ ٱللَّهَ عَلِيمٌۢ بِذَاتِ ٱلصُّدُورِ ١١٩

120. మీకేదైనా మేలు కలిగితే వారికది దుఃఖం కలిగిస్తుంది మరియు మీకేదైనా కీడు కలిగితే వారికది సంతోషం కలిగిస్తుంది. మరియు మీరు సహనంవహించి దైవభీతి కలిగిఉంటే, వారికుట్ర మీకెలాంటి నష్టం కలిగించజాలదు. నిశ్చయంగా, అల్లాహ్ వారు చేసేదానినంతా పరివేష్టించి ఉన్నాడు.

إِن تَمْسَسْكُمْ حَسَنَةٌ تَسُؤْهُمْ وَإِن تُصِبْكُمْ
سَيِّئَةٌ يَفْرَحُوا۟ بِهَا ۖ وَإِن تَصْبِرُوا۟ وَتَتَّقُوا۟
لَا يَضُرُّكُمْ كَيْدُهُمْ شَيْـًٔا ۗ إِنَّ ٱللَّهَ بِمَا
يَعْمَلُونَ مُحِيطٌ ١٢٠

---

67. చూడండి, **60:8-9** ఎవరైతే మీ ధర్మం కారణంగా మిమ్మల్ని విరోధించక మీకు హానిచేయక, మిమ్మల్నిమీ ఇండ్లనుండి వెళ్ళగొట్టరో, అట్టివారితో మీరు కరుణతో న్యాయంతో వ్యవహరించండి. కాని ఎవరైతే మీ ధర్మం కారణంగా మీతో పోరాడి మిమ్మల్ని మీ ఇండ్లనుండి వెళ్ళగొడతారో, అలాంటి వారు మీ స్నేహితులు కారు, వారితో ధర్మయుద్ధం (జిహాద్) చేయండి.

وَاِذْ غَدَوْتَ مِنْ اَهْلِكَ تُبَوِّئُ الْمُؤْمِنِيْنَ مَقَاعِدَ لِلْقِتَالِ ۗ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ﴿١٢١﴾

121. మరియు (ఓ ప్రవక్తా! ఆదినాన్ని జ్ఞాపకంచేసుకో) నీవు వేకువజామున నీ ఇంటి నుండి బయలుదేరి (ఉ'హుద్‌క్షేత్రంలో) విశ్వాసులను వారివారి యుద్ధస్థానాలలో నియమించటానికి వెళ్ళావు. మరియు అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.[68]

---

68. ఈ ఆయత్ ఉ'హుద్ యుద్ధం గురించి తెలియజేస్తుందని ధర్మవేత్తలందరి అభిప్రాయం. అది 3వ హిజ్రీ, షవ్వాల్ నెలలో జరిగింది. 2వ హిజ్రీ రమ'దాన్ నెలలో జరిగిన బద్ర్ యుద్ధంలో మక్కా ముష్రికుల సంఖ్య దాదాపు **1000** ఉండెను. వారివద్ద మంచి యుద్ధ సామగ్రి ఉండెను. ముస్లింలు కేవలం **313** మంది మాత్రమే ఉన్నప్పటికీ, వారివద్ద సరియైన యుద్ధ సామగ్రి లేకపోయినప్పటికీ అల్లాహుతా'ఆలా సహాయంతో వారు ముష్రిక్కులను ఓడించి వారిలో **70** మందిని సంహరించి, **70** మందిని బందీలుగా చేసుకుంటారు. దాని ప్రతీకారం తీర్చుకొనేందుకు మక్కా ఖురైషులు **3**వ హిజ్రీ షవ్వాల్ నెలలో దాదాపు **3000** మంది యుద్ధ వీరులతో మదీనాకు **3** మైళ్ళ దూరంలో ఉన్న ఉ'హుద్ పర్వతం వద్దకు చేరుకుంటారు. దైవప్రవక్త ('స'అస) ఇది తెలుసుకొని తమ సహాబీలతో సంప్రదిస్తారు. దైవప్రవక్త ('స'అస) ఉద్దేశం, మరికొందరి నాయకుల ఉద్దేశం, మదీనా నగరం లోపలనే ఉండి యుద్ధం చేయాలని. కపటవిశ్వాసుల నాయకుడు, 'అబ్దుల్లాహ్ బిన్ ఉబై కూడా అదే కోరుతాడు. కాని అనేక మంది ముస్లింలు మదీనా నుండి బయటికి పోయి పోరాడాలని కోరుతారు. దైవప్రవక్త ('స'అస) వారి కోరికపై యుద్ధసామగ్రి ధరించి తన ఇంటినుండి బయటికివస్తారు. ఈ విధంగా దాదాపు **1000** మంది ముస్లింలతో యుద్ధానికి సిద్ధమై ఉ'హుద్ వైపుకు పోతూ ఉండగా, కపటవిశ్వాసుల నాయకుడు 'అబ్దుల్లాహ్ బిన్ ఉబై - తన మాటను గౌరవించలేదనే సాకుతో - తన **300** మంది అనుచరులతో యుద్ధంలో పాల్గొనకుండా, వెనుదిరిగి పోతాడు. **700** మంది విశ్వాసులు మాత్రమే దైవప్రవక్త('స'అస)తో పాటు ఉహుద్‌కు చేరుతారు. అక్కడ **50** మంది బాణాలను బాగా ప్రయోగించగలిగే, విలుకాండ్రను ఒక చిన్న కొండమీద ఉంచి మీరు ఎట్టి పరిస్థితిలోను మీ చోటు విడిచి యుద్ధమైదానంలోకి రావద్దని ఆజ్ఞాపిస్తారు. యుద్ధం ప్రారంభమై ముస్లిములు విజయం పొందుతారు, ముష్రిక్కులు పారిపోసాగుతారు. అది చూసి ఆ విలుకాండ్రు విజయ ధనం దోచుకోవటానికి తమ స్థానాలను విడిచి కొండదిగి వస్తారు. అది చూసి (అప్పుడు ముష్రిక్‌గా ఉన్న) 'ఖాలిద్ బిన్ వలీద్ ఒక బృందాన్ని తీసుకొని వెనుక నుండి ముస్లింలపై దాడి చేస్తాడు. అకస్మాత్తుగా సంభవించిన ఈ పరిణామంతో ముస్లింలు కలవరపడతారు, ఎంతో మంది తమ ప్రాణాలను కోల్పోతారు. మరియు దైవప్రవక్త ('స'అస) కూడా గాయపడి, క్రింద పడిపోతారు. దానితో ఆయన మరణించారని తలచి ముస్లింలు అటూ ఇటూ పారిపోసాగుతారు. కాని 'ఉమర్ మరియు తల్హా (ర'ది.'అన్హుమ్‌లు) ఇక దైవప్రవక్తయే లేకుంటే మనము బ్రతికి ప్రయోజనమేమిటని ప్రేరేపించటం వల్ల ముస్లింలు తిరిగి ఐకమత్యంతో పోరాడుతారు. దానితో ఖురైషీలు వెనుదిరిగి పారిపోతారు.

إِذْ هَمَّت طَّائِفَتَانِ مِنكُمْ أَن تَفْشَلَا وَاللَّهُ
وَلِيُّهُمَا ۗ وَعَلَى اللَّهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُونَ ﴿١٢٢﴾

122. అప్పుడు మీలోని రెండువర్గాల వారు పిరికితనం చూపబోయారు; మరియు అల్లాహ్ వారికి సంరక్షకుడుగా ఉన్నాడు.[69] మరియు విశ్వసించిన వారు అల్లాహ్ యందే నమ్మకం ఉంచుకోవాలి.

وَلَقَدْ نَصَرَكُمُ اللَّهُ بِبَدْرٍ وَأَنتُمْ أَذِلَّةٌ ۖ فَاتَّقُوا اللَّهَ
لَعَلَّكُمْ تَشْكُرُونَ ﴿١٢٣﴾

123. బద్ర్ (యుద్ధం) నందు మీరు బలహీనులుగా ఉన్నప్పుడు అల్లాహ్ మీకు సహాయం (మిమ్మల్ని విజేతలుగా) చేశాడు. కాబట్టి మీరు కృతజ్ఞతాపరులై అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి!

إِذْ تَقُولُ لِلْمُؤْمِنِينَ أَلَن يَكْفِيَكُمْ أَن يُمِدَّكُمْ
رَبُّكُم بِثَلَاثَةِ آلَافٍ مِّنَ الْمَلَائِكَةِ مُنزَلِينَ ﴿١٢٤﴾

124. (ఓ ప్రవక్తా!) నీవు విశ్వాసులతో: "ఏమీ? మీ ప్రభువు, ఆకాశం నుండి మూడువేల దేవదూతలను దింపి మీకు సహాయం చేస్తున్నది చాలదా?" అని అడిగిన సందర్భాన్ని (జ్ఞాపకం చేసుకోండి!)

بَلَىٰ ۚ إِن تَصْبِرُوا وَتَتَّقُوا وَيَأْتُوكُم مِّن فَوْرِهِمْ
هَٰذَا يُمْدِدْكُمْ رَبُّكُم بِخَمْسَةِ آلَافٍ مِّنَ الْمَلَائِكَةِ
مُسَوِّمِينَ ﴿١٢٥﴾

125. అవును! ఒకవేళ మీరు సహనం వహించి దైవభీతి కలిగివుంటే, శత్రువు వచ్చి అకస్మాత్తుగా మీపైపడినా, మీ ప్రభువు ఐదువేల ప్రత్యేక చిహ్నాలుగల దేవదూతలను పంపి మీకు సహాయం చేయవచ్చు![70]

وَمَا جَعَلَهُ اللَّهُ إِلَّا بُشْرَىٰ لَكُمْ وَلِتَطْمَئِنَّ قُلُوبُكُم
بِهِ ۗ وَمَا النَّصْرُ إِلَّا مِنْ عِندِ اللَّهِ الْعَزِيزِ الْحَكِيمِ ﴿١٢٦﴾

126. అల్లాహ్ మీకు ఈ విషయాన్ని తెలిపింది మీకు శుభవార్త ఇవ్వటానికి మరియు మీ హృదయాలకు తృప్తి కలుగజేయటానికి మాత్రమే. మరియు సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడైన అల్లాహ్ తప్ప, ఇతరుల నుండి సహాయం (విజయం) రాజాలదు కదా!

---

69. ఈ రెండు తెగలవారు 'ఔస్ మరియు 'ఖ'జ్‌రజ్ అనే అన్సార్ తెగలకు చెందిన, బనూ 'హారిసా' మరియూ బనూ సల్మా వర్గాలకు చెందిన వారు. కాని అల్లాహ్ (సు.తా.) అనుగ్రహం వలన వారి హృదయాలు దృఢపడతాయి.

70. చూడండి, 8:9-10.

لِيَقْطَعَ طَرَفًا مِّنَ الَّذِينَ كَفَرُوٓا أَوْ يَكْبِتَهُمْ فَيَنقَلِبُوا خَآئِبِينَ ﴿١٢٧﴾

127. ఆయన ఇదంతా సత్యతిరస్కారంపై నడిచే వారిని కొందరిని నశింపజేయటానికి, లేదా వారు ఘోర పరాజయం పొంది ఆశా భంగంతో వెనుదిరిగి పోవటానికి (చేశాడు).

لَيْسَ لَكَ مِنَ الْأَمْرِ شَيْءٌ أَوْ يَتُوبَ عَلَيْهِمْ أَوْ يُعَذِّبَهُمْ فَإِنَّهُمْ ظَٰلِمُونَ ﴿١٢٨﴾

128. (ఓ ప్రవక్తా!) ఈ విషయమునందు నీకెలాంటి అధికారంలేదు.[71] ఆయన (అల్లాహ్) వారిని క్షమించవచ్చు, లేదా వారిని శిక్షించవచ్చు. ఎందుకంటే నిశ్చయంగా, వారు దుర్మార్గులు.

وَلِلَّهِ مَا فِي السَّمَٰوَٰتِ وَمَا فِي الْأَرْضِ ۚ يَغْفِرُ لِمَن يَشَآءُ وَيُعَذِّبُ مَن يَشَآءُ ۚ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴿١٢٩﴾

129. మరియు ఆకాశాలలో ఉన్నదంతా మరియుభూమిలోఉన్నదంతాఅల్లాహ్‌కే చెందుత ంది. ఆయన తాను కోరినవారిని క్షమిస్తాడు మరియు తాను కోరినవారిని శిక్షిస్తాడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

يَٰٓأَيُّهَا الَّذِينَ ءَامَنُوا لَا تَأْكُلُوا الرِّبَوٰٓا أَضْعَٰفًا مُّضَٰعَفَةً ۖ وَاتَّقُوا اللَّهَ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿١٣٠﴾

130. ఓ విశ్వాసులారా! ఇబ్బడిముబ్బడిగా పెరిగే ఈవడ్డీని తినకండి. మరియు మీరు సాఫల్యం పొందటానికి అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి.[72]

وَاتَّقُوا النَّارَ الَّتِىٓ أُعِدَّتْ لِلْكَٰفِرِينَ ﴿١٣١﴾

131. మరియు సత్యతిరస్కారుల కొరకు సిద్ధం చేయబడిన నరకాగ్నికి భీతిపరులై ఉండండి.

وَأَطِيعُوا اللَّهَ وَالرَّسُولَ لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿١٣٢﴾

132. మరియు మీరు కరుణింపబడటానికి అల్లాహ్‌కు మరియు సందేశహరునికి విధేయులై ఉండండి.[73] **(1/4)**

---

71 . అంటే ఈ సత్యతిరస్కారులను విశ్వాసం వైపునకు మరల్చటం గానీ, లేక వారి విషయంలోఎలాంటి నిర్ణయం తీసుకోవటం గానీ కేవలం అల్లాహుతా'ఆలా అధికారంలోనే ఉంది.

72. చూడండి, **2:278,** అబూహురైరా (ర'ది.'అ.) కథనం, దైవప్రవక్త ('స'అస) ఇలా సెలవిచ్చారు: "ఏడు మహా పాపాలనుండి దూరంగా ఉండండి." 'స'హాబా (ర'ది.'అన్హుమ్) అడిగారు: "ఓ ప్రవక్తా ('స'అస)! అవి ఏమిటి?" దైవప్రవక్త ('స'అస) ఇలా సమాధానమిచ్చారు: "అవి **(1)** ఆరాధనలో అల్లాహ్(సు.తా.)కు భాగస్వాములను కల్పించటం, **(2)** మంత్ర తంత్రాలు చేయటం, **(3)** అల్లాహుతా'ఆలా నిషేధించిన ప్రాణిని అన్యాయంగా చంపటం, **(4)** వడ్డీ తినటం, **(5)** అనాథుల ఆస్తిని కబళించటం, **(6)** యుద్ధ రంగంలో పిరికితనంతో శత్రువుకు వెన్నుచూపి పారిపోవటం, **(7)** పతివ్రత స్త్రీలపై నిందలు మోపటం." ('స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-**4**, 'హదీస్' నం. **28**).

73. చూడండి, **3:85**.

وَسَارِعُوٓا اِلٰى مَغْفِرَةٍ مِّنْ رَّبِّكُمْ وَجَنَّةٍ عَرْضُهَا
السَّمٰوٰتُ وَالْاَرْضُ ۙ اُعِدَّتْ لِلْمُتَّقِيْنَ ﴿١٣٣﴾

133. * మరియు మీ ప్రభువు క్షమాభిక్ష కొరకు మరియు స్వర్గవాసం కొరకు ఒకరితోనొకరు పోటీపడండి; అది భూమ్యాకాశాలంత విశాలమైనది; అది దైవభీతి గలవారికై సిద్ధపరచబడింది.

الَّذِيْنَ يُنْفِقُوْنَ فِي السَّرَّآءِ وَالضَّرَّآءِ وَالْكٰظِمِيْنَ
الْغَيْظَ وَالْعَافِيْنَ عَنِ النَّاسِ ؕ وَاللّٰهُ يُحِبُّ
الْمُحْسِنِيْنَ ۚ﴿١٣٤﴾

134. (వారి కొరకు) ఎవరైతే కలిమిలోనూ మరియు లేమిలోనూ (అల్లాహ్ మార్గంలో) ఖర్చుచేస్తారో మరియు తమ కోపాన్ని నిగ్రహించుకుంటారో మరియు ప్రజలను క్షమిస్తారో! అల్లాహ్ సజ్జనులను ప్రేమిస్తాడు.[74]

وَالَّذِيْنَ اِذَا فَعَلُوْا فَاحِشَةً اَوْ ظَلَمُوْٓا اَنْفُسَهُمْ
ذَكَرُوا اللّٰهَ فَاسْتَغْفَرُوْا لِذُنُوْبِهِمْ ۪ وَمَنْ يَّغْفِرُ
الذُّنُوْبَ اِلَّا اللّٰهُ ۪ۚ وَلَمْ يُصِرُّوْا عَلٰى
مَا فَعَلُوْا وَهُمْ يَعْلَمُوْنَ ﴿١٣٥﴾

135. మరియు వారు, ఎవరైతే, అశ్లీలపనులు చేసినా, లేదా తమకుతాము అన్యాయం చేసుకున్నా, అల్లాహ్‌ను స్మరించి తమపాపాలకు క్షమాపణ వేడుకుంటారో! మరియు అల్లాహ్ తప్ప, పాపాలను క్షమించగలవారు ఇతరులు ఎవరున్నారు? మరియు వారు తాము చేసిన (తప్పులను), బుద్ధిపూర్వకంగా మూర్ఖపు పట్టుతో మళ్ళీచేయరు![75]

اُولٰٓئِكَ جَزَآؤُهُمْ مَّغْفِرَةٌ مِّنْ رَّبِّهِمْ
وَجَنّٰتٌ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ
فِيْهَا ؕ وَنِعْمَ اَجْرُ الْعٰمِلِيْنَ ﴿١٣٦﴾

136. ఇలాంటి వారి ప్రతిఫలం, వారి ప్రభువునుండి క్షమాభిక్ష మరియు క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గవనాలు. వారక్కడ శాశ్వతంగా ఉంటారు. సత్కార్యాలు చేసేవారికి ఎంతశ్రేష్ఠమైన ప్రతిఫలం ఉంది!

قَدْ خَلَتْ مِنْ قَبْلِكُمْ سُنَنٌ ۙ فَسِيْرُوْا فِي
الْاَرْضِ فَانْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ
الْمُكَذِّبِيْنَ ﴿١٣٧﴾

137. మీకు పూర్వం ఇలాంటి ఎన్నో సంప్రదాయాలు (తరాలు) గడిచిపోయాయి. సత్యాన్ని తిరస్కరించిన వారి గతి ఏమయిందో మీరు భూమిలో సంచారం చేసిచూడండి.

هٰذَا بَيَانٌ لِّلنَّاسِ وَهُدًى وَّمَوْعِظَةٌ
لِّلْمُتَّقِيْنَ ﴿١٣٨﴾

138. ఇది (ఈ ఖుర్ఆన్) ప్రజల కొరకు ఒక స్పష్టమైన వ్యాఖ్యానం మరియు దైవభీతి గలవారికి మార్గదర్శకత్వం మరియు హితోపదేశం.

---

74. 'స.బు'ఖారీ, పుస్తకం-**4**, 'హదీస్' నం.**141** మరియు 'స.బు'ఖారీ, పుస్తకం-**8**, 'హదీస్' నం.**135**.

75. చూడండి, **42:25**.

وَلَا تَهِنُوا وَلَا تَحْزَنُوا وَأَنتُمُ الْأَعْلَوْنَ إِن
كُنتُم مُّؤْمِنِينَ ﴿١٣٩﴾

139. కాబట్టి మీరు బలహీనత కనబరచ కండి మరియు దుఃఖపడకండి మరియు మీరు విశ్వాసులే అయితే, మీరే తప్పక ప్రాబల్యం పొందుతారు.

إِن يَمْسَسْكُمْ قَرْحٌ فَقَدْ مَسَّ الْقَوْمَ قَرْحٌ
مِّثْلُهُ ۚ وَتِلْكَ الْأَيَّامُ نُدَاوِلُهَا بَيْنَ النَّاسِ
وَلِيَعْلَمَ اللَّهُ الَّذِينَ آمَنُوا وَيَتَّخِذَ مِنكُمْ
شُهَدَاءَ ۗ وَاللَّهُ لَا يُحِبُّ الظَّالِمِينَ ﴿١٤٠﴾

140. ఒకవేళ ఇపుడు మీరు గాయపడితే, వాస్తవానికి ఆ జాతివారు (మీ విరోధులు) కూడా ఇదేవిధంగా గాయపడ్డారు.[76] మరియు మేము ఇలాంటి దినాలను ప్రజల మధ్య త్రిప్పుతూ ఉంటాము. మరియు అల్లాహ్, మీలో నిజమైన విశ్వాసులెవ్వరో చూడటానికీ మరియు (సత్య స్థాపనకు) తమ ప్రాణాలను త్యాగం చేయగల వారిని ఎన్నుకోవటానికీ ఇలా చేస్తూ ఉంటాడు. మరియు అల్లాహ్ దుర్మార్గులను ప్రేమించడు.

وَلِيُمَحِّصَ اللَّهُ الَّذِينَ آمَنُوا وَيَمْحَقَ
الْكَافِرِينَ ﴿١٤١﴾

141. మరియు అల్లాహ్ విశ్వాసులను పరిశుద్ధులుగా[77] చేయటానికీ మరియు సత్య తిరస్కారులను అణచివేయటానికీ (ఈ విధంగా చేస్తాడు).

أَمْ حَسِبْتُمْ أَن تَدْخُلُوا الْجَنَّةَ وَلَمَّا يَعْلَمِ اللَّهُ
الَّذِينَ جَاهَدُوا مِنكُمْ وَيَعْلَمَ الصَّابِرِينَ ﴿١٤٢﴾

142. ఏమీ? మీలో ఆయన మార్గంలో ప్రాణాలు తెగించి పోరాడేవారు (ధర్మయోధులు) ఎవరో అల్లాహ్ చూడక ముందే మరియు సహనంచూపేవారుఎవరో చూడకముందే, మీరు స్వర్గంలో ప్రవేశించగలరని భావిస్తున్నారా?[78]

وَلَقَدْ كُنتُمْ تَمَنَّوْنَ الْمَوْتَ مِن قَبْلِ أَن
تَلْقَوْهُ فَقَدْ رَأَيْتُمُوهُ وَأَنتُمْ تَنظُرُونَ ﴿١٤٣﴾

143. మరియు వాస్తవానికి, మీరు (అల్లాహ్ మార్గంలో) మరణించాలని కోరుచుంటిరి![79] అది, మీరు దానిని ప్రత్యక్షంగా చూడక ముందటి

---

76. ఇది ఉ'హుద్ యుద్ధాన్ని సూచిస్తుంది.

77. లియుమ'హ్హి'స: ఈ పదానిక మూడు అర్థాలున్నాయి, (**1**) to test, పరీక్షించుటకు, (**2**) to purify, పరిశుద్ధపరచుటకు, (**3**) to get rid off, రద్దు చేయుటకు లేక తీసివేయుటకు. (తఫ్సీర్ అల్-ఖు'ర్తుబీ).

78. చూడండి, **2:214** మరియు **29:2**.

79. మీరు మీ శత్రువులతో పోరాడటానికి ఆశించకండి. అల్లాహ్ (సు.తా.) శరణుకోరండి. కాని పరిస్థితులవల్ల యుద్ధం ఆవశ్యకమైతే ధైర్యస్థైర్యాలతో పోరాడండి. స్వర్గం కత్తుల ఛాయలో ఉందని తెలుసుకోండి. ('స'హీ'హైన్, ఇబ్నె-కసీ'ర్).

విషయం; కాని, మీరు దానిని ఎదురు చూస్తుండగానే, వాస్తవానికి ఇప్పుడు అది మీ ముందుకు వచ్చేసింది.

وَمَا مُحَمَّدٌ اِلَّا رَسُوْلٌ ۚ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِ الرُّسُلُ ؕ اَفَاۡٮِٕنْ مَّاتَ اَوْ قُتِلَ انْقَلَبْتُمْ عَلٰٓى اَعْقَابِكُمْ ؕ وَمَنْ يَّنْقَلِبْ عَلٰى عَقِبَيْهِ فَلَنْ يَّضُرَّ اللّٰهَ شَيْـًٔا ؕ وَسَيَجْزِى اللّٰهُ الشّٰكِرِيْنَ ﴿۱۴۴﴾

144. మరియు ము'హమ్మద్[80] కేవలం ఒక సందేశహరుడు మాత్రమే! వాస్తవానికి అతనికి పూర్వం అనేక సందేశహరులు గడచి పోయారు.[81] ఏమీ? ఒకవేళ అతను మరణిస్తే, లేక హత్యచేయబడితే, మీరు వెనుకంజవేసి మరలిపోతారా? మరియు వెనుకంజవేసి మరలిపోయేవాడు అల్లాహ్‌కు ఏ మాత్రం నష్టం కలిగించలేడు. మరియు కృతజ్ఞతాపరులైన వారికి అల్లాహ్ తగిన ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు.

وَمَا كَانَ لِنَفْسٍ اَنْ تَمُوْتَ اِلَّا بِاِذْنِ اللّٰهِ كِتٰبًا مُّؤَجَّلًا ؕ وَمَنْ يُّرِدْ ثَوَابَ الدُّنْيَا نُؤْتِهٖ مِنْهَا ۚ وَمَنْ يُّرِدْ ثَوَابَ الْاٰخِرَةِ نُؤْتِهٖ مِنْهَا ؕ وَسَنَجْزِى الشّٰكِرِيْنَ ﴿۱۴۵﴾

145. అల్లాహ్ అనుమతిలేనిదే, ఏ ప్రాణి కూడా మరణించజాలదు, దానికి ఒక నియమిత కాలం వ్రాయబడిఉంది. మరియు ఎవడైతే ఈ ప్రపంచ సుఖాన్ని కోరుకుంటాడో, మేము అతనికది నొసంగుతాము మరియు ఎవడు పరలోకసుఖాన్ని కోరుకుంటాడో అతనికది నొసంగుతాము. మరియు మేము కృతజ్ఞులైన వారికి తగిన ప్రతిఫలాన్ని ప్రసాదించగలము.

---

80. ము'హమ్మద్ ('స'అస) పేరు ఖుర్ఆన్‌లో **4** సార్లు వచ్చింది. ఇంకా చూడండి, **33:40, 47:2** మరియు **48:29**. అ'హ్మద్ ('స'అస) అని **61:6** లో వచ్చింది.

81. ఉ'హుద్ యుద్ధంలో ము'హమ్మద్ ('స'అస) మరణించారనే వార్త వ్యాపించగానే ముస్లింలు ధైర్యాన్ని కోల్పోయి, యుద్ధరంగం నుండి వెనుకంజ వేయసాగుతారు. అప్పుడు ఈ ఆయత్ అవతరింప జేయ బడింది. ఇంతకుముందు కూడా సందేశహరులు హత్యచేయబడ్డారు. మరి దైవప్రవక్త ('స'అస) హత్య చేయ బడితే మీరెందుకు వెనుకంజవేయాలి? మీరు కూడా ధైర్యంతో, శత్రువులతో పోరాడి మరణిస్తే, స్వర్గానికి అర్హులవుతారు, విజయం పొందితే విజయధనానికి. కాని వెనుకంజ వేసి, మరణిస్తే, నరకం పాలవుతారు, లేదా యుద్ధఖైదీలై, బానిసలై మీ ఆత్మాభిమానాన్ని కోల్పోతారు. ఒక 'హదీస్': ము'హమ్మద్ ('స'అస) మరణించిన రోజు అబూబక్ర్ (ర'ది.'అ.) ఇలా అన్నారు: ''ఎవరైతే ము'హమ్మద్ ('స'అస)ను ఆరాధిస్తారో, వారు ము'హమ్మద్ ('స'అస) గతించిపోయారని తెలుసుకోవాలి. కాని ఎవరైతే కేవలం అల్లాహ్ (సు.తా.)ను ఆరాధిస్తారో, ఆయన నిత్యుడు, సజీవుడు అని తెలుసుకోవాలి.'' ('స. బు'ఖారీ).

وَكَاَيِّنْ مِّنْ نَّبِيٍّ قٰتَلَ ۙ مَعَهٗ رِبِّيُّوْنَ
كَثِيْرٌ ۚ فَمَا وَهَنُوْا لِمَآ اَصَابَهُمْ فِيْ سَبِيْلِ
اللّٰهِ وَمَا ضَعُفُوْا وَمَا اسْتَكَانُوْا ۗ وَاللّٰهُ يُحِبُّ
الصّٰبِرِيْنَ ﴿١٤٦﴾

146. మరియు ఎందరో ప్రవక్తలు మరియు వారితో కలిసి ఎంతోమంది ధర్మవేత్తలు / దైవభక్తులు (రిబ్బీయ్యూన్) ధర్మయుద్ధాలు చేశారు, అల్లాహ్ మార్గంలో ఎదురైన కష్టాలకు వారు ధైర్యం విడువలేదు మరియు బలహీనత కనబరచలేదు మరియు వారికి (శత్రువులకు) లోబడనూ లేదు. మరియు అల్లాహ్ ఆపదలలో సహనం వహించే వారిని ప్రేమిస్తాడు.

وَمَا كَانَ قَوْلَهُمْ اِلَّآ اَنْ قَالُوْا رَبَّنَا اغْفِرْ
لَنَا ذُنُوْبَنَا وَاِسْرَافَنَا فِيْٓ اَمْرِنَا وَثَبِّتْ
اَقْدَامَنَا وَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكٰفِرِيْنَ ﴿١٤٧﴾

147. మరియు వారి ప్రార్థన కేవలం: "ఓ మా ప్రభూ! మా పాపాలను, మా వ్యవహారాలలో మేము మితిమీరి పోయిన వాటిని క్షమించు మరియు మా పాదాలకు స్థైర్యాన్ని ప్రసాదించు మరియు సత్యతిరస్కారులకు ప్రతికూలంగా మాకు విజయాన్ని ప్రసాదించు." అని పలకటం మాత్రమే!

فَاٰتٰىهُمُ اللّٰهُ ثَوَابَ الدُّنْيَا وَحُسْنَ ثَوَابِ
الْاٰخِرَةِ ۗ وَاللّٰهُ يُحِبُّ الْمُحْسِنِيْنَ ﴿١٤٨﴾

148. కావున అల్లాహ్ వారికి ఇహలోకంలో తగిన ఫలితాన్ని మరియు పర లోకంలో ఉత్తమ ప్రతిఫలాన్ని ప్రసాదించాడు. మరియు అల్లాహ్ సజ్జనులను ప్రేమిస్తాడు.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِنْ تُطِيْعُوا الَّذِيْنَ
كَفَرُوْا يَرُدُّوْكُمْ عَلٰٓى اَعْقَابِكُمْ فَتَنْقَلِبُوْا
خٰسِرِيْنَ ﴿١٤٩﴾

149. ఓ విశ్వాసులారా! మీరు సత్య తిరస్కారుల సలహాలను పాటిస్తే, వారు మిమ్మల్ని వెనుకకు (అవిశ్వాసం వైపునకు) మరలిస్తారు. అప్పుడు మీరే నష్టపడిన వారవుతారు.

بَلِ اللّٰهُ مَوْلٰىكُمْ ۚ وَهُوَ خَيْرُ النّٰصِرِيْنَ ﴿١٥٠﴾

150. వాస్తవానికి! అల్లాహ్ యే మీ సంరక్షకుడు. మరియు ఆయనే అత్యుత్తమ సహాయకుడు.

سَنُلْقِيْ فِيْ قُلُوْبِ الَّذِيْنَ كَفَرُوا الرُّعْبَ بِمَآ
اَشْرَكُوْا بِاللّٰهِ مَا لَمْ يُنَزِّلْ بِهٖ سُلْطٰنًا ۚ
وَمَاْوٰىهُمُ النَّارُ ۗ وَبِئْسَ مَثْوَى الظّٰلِمِيْنَ ﴿١٥١﴾

151. ఆయన ఏ విధమైన ప్రమాణం అవతరింపజేయనిదే, అల్లాహ్‌కు సాటి కల్పించినందుకు, మేము సత్యతిరస్కారుల హృదయాలలో ఘోర భయాన్ని కల్పిస్తాము. వారి ఆశ్రయం నరకాగ్నియే! అది దుర్మార్గులకు లభించే, అతిచెడ్డ నివాసం.

وَلَقَدْ صَدَقَكُمُ اللّٰهُ وَعْدَهٗۤ اِذْ تَحُسُّوْنَهُمْ بِاِذْنِهٖ ۚ حَتّٰۤى اِذَا فَشِلْتُمْ وَتَنَازَعْتُمْ فِى الْاَمْرِ وَعَصَيْتُمْ مِّنْۢ بَعْدِ مَاۤ اَرٰىكُمْ مَّا تُحِبُّوْنَ ؕ مِنْكُمْ مَّنْ يُّرِيْدُ الدُّنْيَا وَمِنْكُمْ مَّنْ يُّرِيْدُ الْاٰخِرَةَ ۚ ثُمَّ صَرَفَكُمْ عَنْهُمْ لِيَبْتَلِيَكُمْ ۚ وَلَقَدْ عَفَا عَنْكُمْ ؕ وَاللّٰهُ ذُوْ فَضْلٍ عَلَى الْمُؤْمِنِيْنَ ﴿١٥٢﴾

152. మరియు వాస్తవానికి అల్లాహ్ మీకు చేసిన, తన వాగ్దానాన్ని సత్యపరచాడు, ఎప్పుడైతే మీరు ఆయన అనుమతితో, వారిని (సత్యతిరస్కారులను) చంపుతూఉన్నారో![82] తరువాత మీరు పిరికితనాన్ని ప్రదర్శించి, మీ కర్తవ్యవిషయంలో పరస్పర విబేధాలకు గురి అయ్యి - ఆయన (అల్లాహ్) మీకు, మీరు వ్యామోహపడుతున్న దానిని చూపగానే -(మీ నాయకుని) ఆజ్ఞలను ఉల్లంఘించారు.[83] (ఎందుకంటే) మీలో కొందరు ఇహలోకాన్ని కోరేవారున్నారు మరియు మీలో కొందరు పరలోకాన్ని కోరేవారున్నారు. తరువాత మిమ్మల్ని పరీక్షించటానికి ఆయన (అల్లాహ్) మీరు మీవిరోధులను ఓడించకుండా చేశాడు.[84] మరియు వాస్తవానికి ఇపుడు ఆయన మిమ్మల్ని క్షమించాడు. మరియు అల్లాహ్ విశ్వాసుల పట్ల ఎంతో అనుగ్రహుడు. (3/8)

اِذْ تُصْعِدُوْنَ وَلَا تَلْوٗنَ عَلٰۤى اَحَدٍ وَّالرَّسُوْلُ يَدْعُوْكُمْ فِىْۤ اُخْرٰىكُمْ فَاَثَابَكُمْ غَمًّاۢ بِغَمٍّ لِّكَيْلَا تَحْزَنُوْا عَلٰى مَا فَاتَكُمْ وَلَا مَاۤ اَصَابَكُمْ ؕ وَاللّٰهُ خَبِيْرٌۢ بِمَا تَعْمَلُوْنَ ﴿١٥٣﴾

153. * (జ్ఞాపకం చేసుకోండి!) ఎప్పుడు అయితే మీరు పారిపోతూ ఉన్నారో మరియు వెనుకకు కూడా తిరిగి ఎవరినీ చూడకుండా ఉన్నారో మరియు ప్రవక్త మీ వెనుకనుండి, మిమ్మల్ని పిలుస్తూ ఉన్నాడో! అప్పుడు (మీ ఈ వైఖరికి) ప్రతిఫలంగా (అల్లాహ్) మీకు దుఃఖం మీద దుఃఖం కలుగజేశాడు; మీరు ఏదైనా పోగొట్టుకున్నా, లేదా మీకు ఏదైనా ఆపద కలిగినా మీరు చింతించకుండా ఉండేందుకు. మరియు మీ కర్మలన్నింటినీ అల్లాహ్ బాగా ఎరుగును.

---

82. ఇది విశ్వాసులకు మొదట లభించిన విజయం.

83. ఇది ఉ'హుద్ యుద్ధంలో గుట్టమీద ఉంచబడిన **50** మంది విలుకాండ్ర విషయం.

84. శబ్దార్థ ప్రకారం: మీ విరోధుల యెదుట మిమ్మల్ని పారిపోయేటట్లు చేశాడు.

154. అప్పుడు ఈ దుఃఖం తరువాత ఆయన (అల్లాహ్) మీపై శాంతిభద్రతలను అవతరింప జేశాడు; దానివల్ల మీలో కొందరికి కునుకుపాటు ఆవరించింది. కాని మరికొందరు - కేవలం స్వంత ప్రాణాలకు ప్రాముఖ్యత నిచ్చే వారు, అల్లాహ్‌ను గురించి పామరులవంటి తప్పుడు ఊహలు చేసే వారు - ఇలా అన్నారు: "ఏమి? ఈ వ్యవహారంలో మాకు ఏమైనా భాగముందా?" వారితో ఇలా అను: "నిశ్చయంగా, సమస్తవ్యవహారాలపైసర్వాధికారం అల్లాహ్ దే!" వారు తమ హృదయాలలో దాచుకున్న దానిని నీకు వ్యక్తంచేయటం లేదు. వారు ఇంకా ఇలా అన్నారు: "మాకు అధికారమే ఉండివుంటే, మేము ఇక్కడ చంపబడి ఉండేవారం కాదు." వారికి ఇలా జవాబివ్వు: "ఒకవేళ మీరు మీ ఇళ్ళలోనే ఉండి వున్నప్పటికీ, మరణం వ్రాయబడి ఉన్నవారు స్వయంగా తమ వధ్య స్థానాలకు తరలివచ్చేవారు." మరియు అల్లాహ్ మీ గుండెలలో దాగివున్న దానిని పరీక్షించటానికి మరియు మీ హృదయాలలను పరిశుద్ధ పరచటానికి ఇలా చేశాడు. మరియు హృదయాలలో (దాగి) ఉన్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

ثُمَّ أَنزَلَ عَلَيْكُم مِّن بَعْدِ الْغَمِّ أَمَنَةً نُّعَاسًا يَغْشَىٰ طَآئِفَةً مِّنكُمْ ۖ وَطَآئِفَةٌ قَدْ أَهَمَّتْهُمْ أَنفُسُهُمْ يَظُنُّونَ بِاللَّهِ غَيْرَ الْحَقِّ ظَنَّ الْجَاهِلِيَّةِ ۖ يَقُولُونَ هَل لَّنَا مِنَ الْأَمْرِ مِن شَيْءٍ ۗ قُلْ إِنَّ الْأَمْرَ كُلَّهُ لِلَّهِ ۗ يُخْفُونَ فِي أَنفُسِهِم مَّا لَا يُبْدُونَ لَكَ ۖ يَقُولُونَ لَوْ كَانَ لَنَا مِنَ الْأَمْرِ شَيْءٌ مَّا قُتِلْنَا هَاهُنَا ۗ قُل لَّوْ كُنتُمْ فِي بُيُوتِكُمْ لَبَرَزَ الَّذِينَ كُتِبَ عَلَيْهِمُ الْقَتْلُ إِلَىٰ مَضَاجِعِهِمْ ۖ وَلِيَبْتَلِيَ اللَّهُ مَا فِي صُدُورِكُمْ وَلِيُمَحِّصَ مَا فِي قُلُوبِكُمْ ۗ وَاللَّهُ عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ﴿١٥٤﴾

155. రెండు సైన్యాలు ('ఉహుద్ యుద్ధానికి) తలబడిన దినమున, వాస్తవానికి మీలో వెన్ను చూపిన వారిని - వారు చేసుకున్నవాటికి (కర్మలకు) ఫలితంగా - షై'తాను వారి పాదాలను జార్చాడు. అయినా, వాస్తవానికి అల్లాహ్ వారిని క్షమించాడు. నిశ్చయంగా అల్లాహ్ క్షమాశీలుడు, సహనశీలుడు.

إِنَّ الَّذِينَ تَوَلَّوْا مِنكُمْ يَوْمَ الْتَقَى الْجَمْعَانِ إِنَّمَا اسْتَزَلَّهُمُ الشَّيْطَانُ بِبَعْضِ مَا كَسَبُوا ۖ وَلَقَدْ عَفَا اللَّهُ عَنْهُمْ ۗ إِنَّ اللَّهَ غَفُورٌ حَلِيمٌ ﴿١٥٥﴾

156. ఓ విశ్వాసులారా! మీరు సత్య తిరస్కారుల మాదిరిగా ప్రవర్తించకండి; వారు తమ సోదరులు ఎప్పుడైనా ప్రయాణంలోఉంటే, లేదా యుద్ధంలోఉంటే(అక్కడవారు ఏదైనాప్రమాదానికి గురిఅయితే) వారిని గురించి ఇలా అనే వారు: "ఒక వేళ వారు మాతోపాటు ఉండి వుంటే చనిపోయే వారు కాదు మరియు చంప బడే వారునూ కాదు!"

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَكُونُوا كَالَّذِينَ كَفَرُوا وَقَالُوا لِإِخْوَانِهِمْ إِذَا ضَرَبُوا فِي الْأَرْضِ أَوْ كَانُوا غُزًّى لَّوْ كَانُوا عِندَنَا مَا مَاتُوا وَمَا قُتِلُوا لِيَجْعَلَ اللَّهُ ذَٰلِكَ حَسْرَةً فِي قُلُوبِهِمْ ۗ وَاللَّهُ يُحْيِي وَيُمِيتُ ۗ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ﴿١٥٦﴾

వాటిని (ఈ విధమైన మాటలను) అల్లాహ్ వారి హృదయ ఆవేదనకు కారణాలుగా చేస్తాడు. మరియు అల్లాహ్‌యే జీవన మిచ్చేవాడు. మరియు మరణమిచ్చేవాడు మరియు మీరు చేస్తున్నదంతా అల్లాహ్ చూస్తున్నాడు.[85]

وَلَئِنْ قُتِلْتُمْ فِي سَبِيلِ اللَّهِ أَوْ مُتُّمْ لَمَغْفِرَةٌ مِّنَ اللَّهِ وَرَحْمَةٌ خَيْرٌ مِّمَّا يَجْمَعُونَ ﴿١٥٧﴾

157. మరియు మీరు అల్లాహ్ మార్గంలో చంపబడినా లేదా మరణించినా మీకు లభించే అల్లాహ్ క్షమాభిక్ష మరియు కారుణ్యం, నిశ్చయంగా, మీరు కూడబెట్టేవాటి అన్నిటి కంటే ఎంతో ఉత్తమమైనవి.

وَلَئِنْ مُّتُّمْ أَوْ قُتِلْتُمْ لَإِلَى اللَّهِ تُحْشَرُونَ ﴿١٥٨﴾

158. మరియు మీరు మరణించినా లేదా చంపబడినా, మీరందరూ అల్లాహ్ సమక్షంలో సమావేశ పరచబడతారు.

فَبِمَا رَحْمَةٍ مِّنَ اللَّهِ لِنتَ لَهُمْ ۖ وَلَوْ كُنتَ فَظًّا غَلِيظَ الْقَلْبِ لَانفَضُّوا مِنْ حَوْلِكَ ۖ فَاعْفُ عَنْهُمْ وَاسْتَغْفِرْ لَهُمْ وَشَاوِرْهُمْ فِي الْأَمْرِ ۖ فَإِذَا عَزَمْتَ فَتَوَكَّلْ عَلَى اللَّهِ ۚ إِنَّ اللَّهَ يُحِبُّ الْمُتَوَكِّلِينَ ﴿١٥٩﴾

159. (ఓ ప్రవక్తా!) అల్లాహ్ యొక్క అపార కారుణ్యం వల్లనే నీవు వారిపట్ల మృదు హృదయుడవయ్యావు. నీవే గనక క్రూరుడవు, కఠినహృదయుడవు అయివుంటే, వారందరూ నీ చుట్టుప్రక్కల నుండి దూరంగా పారిపోయే వారు. కావున నీవు వారిని మన్నించు, వారి క్షమాపణ కొరకు (అల్లాహ్‌ను) ప్రార్థించు మరియు వ్యవహారాలలో వారిని సంప్రదించు.[86] ఆ పిదప నీవు కార్యానికి సిద్ధమైనపుడు అల్లాహ్‌పై ఆధారపడు. నిశ్చయంగా, అల్లాహ్ తనపై ఆధారపడేవారిని ప్రేమిస్తాడు.

إِن يَنصُرْكُمُ اللَّهُ فَلَا غَالِبَ لَكُمْ ۖ وَإِن يَخْذُلْكُمْ فَمَن ذَا الَّذِي يَنصُرُكُم مِّن بَعْدِهِ ۗ وَعَلَى اللَّهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُونَ ﴿١٦٠﴾

160. ఒకవేళ మీకు అల్లాహ్ సహాయమే ఉంటే, మరెవ్వరూ మీపై ఆధిక్యాన్ని పొంద జాలరు. మరియు ఆయనే మిమ్మల్ని త్యజిస్తే, ఆయన తప్ప మీకు సహాయం చేయగల వాడెవడు? మరియు విశ్వాసులు కేవలం అల్లాహ్ పైననే నమ్మకం ఉంచుకుంటారు!

---

85. చూడండి, **4:78**.

86. మీరు మీ వ్యవహారాలలో మీ తోటివారితో, మీ బంధువులతో, స్నేహితులతో సంప్రదింపులు చేయండి. కాని చివరకు నిర్ణయం తీసుకునేటప్పుడు అల్లాహ్ (సు.తా.)పై ఆధారపడండి. మీకు మంచిది అనిపించిన నిర్ణయం తీసుకోండి.

وَمَا كَانَ لِنَبِيٍّ أَنْ يَغُلَّ ۚ وَمَنْ يَغْلُلْ يَأْتِ بِمَا غَلَّ يَوْمَ الْقِيَامَةِ ۚ ثُمَّ تُوَفَّىٰ كُلُّ نَفْسٍ مَا كَسَبَتْ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿١٦١﴾

161. మరియు ఏ ప్రవక్త కూడా విజయధనం (బూటీ) కొరకు నమ్మకద్రోహానికి పాల్పడడు. మరియు నమ్మకద్రోహానికి పాల్పడిన వాడు పునరుత్థానదినమున తన నమ్మక ద్రోహంతో పాటు హాజరవుతాడు. అప్పుడు ప్రతి ప్రాణికి తాను అర్జించిన దానికి పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతుంది మరియు వారికెలాంటి అన్యాయం జరుగదు.[87]

أَفَمَنِ اتَّبَعَ رِضْوَانَ اللَّهِ كَمَنْ بَاءَ بِسَخَطٍ مِنَ اللَّهِ وَمَأْوَاهُ جَهَنَّمُ ۚ وَبِئْسَ الْمَصِيرُ ﴿١٦٢﴾

162. ఏమీ? అల్లాహ్ అభీష్టం ప్రకారం నడిచేవ్యక్తి, అల్లాహ్ ఆగ్రహానికి గురిఅయ్యే వాడితో సమానుడవుతాడా? మరియు నరకమే వాని ఆశ్రయము. మరియు అది అతిచెడ్డ గమ్యస్థానం![88]

هُمْ دَرَجَاتٌ عِنْدَ اللَّهِ ۗ وَاللَّهُ بَصِيرٌ بِمَا يَعْمَلُونَ ﴿١٦٣﴾

163. అల్లాహ్ దృష్టిలో వారు వేర్వేరు స్థానాలలో ఉన్నారు. మరియు వారు చేసేదంతా అల్లాహ్ చూస్తున్నాడు.

لَقَدْ مَنَّ اللَّهُ عَلَى الْمُؤْمِنِينَ إِذْ بَعَثَ فِيهِمْ رَسُولًا مِنْ أَنْفُسِهِمْ يَتْلُو عَلَيْهِمْ آيَاتِهِ وَيُزَكِّيهِمْ وَيُعَلِّمُهُمُ الْكِتَابَ وَالْحِكْمَةَ وَإِنْ كَانُوا مِنْ قَبْلُ لَفِي ضَلَالٍ مُبِينٍ ﴿١٦٤﴾

164. వాస్తవానికి అల్లాహ్ విశ్వాసులకు మహోపకారం చేశాడు; వారినుండియే వారి మధ్య ఒక ప్రవక్త(ము'హమ్మద్)ను లేపాడు; అతను, ఆయన (అల్లాహ్) సందేశాలను (ఆయాత్‌లను) వారికి వినిపిస్తున్నాడు.[89] మరియు వారి జీవితాలను సంస్కరించి పావనం చేస్తున్నాడు; మరియు వారికి గ్రంథాన్ని మరియు వివేకాన్ని

---

87. ఉ'హుద్ యుద్ధం రోజు దైవప్రవక్త ('స'అస) విలుకాండ్రను: ఎట్టి పరిస్థితిలో కూడా వారు తమ స్థలాలను వదలరాదని, ఆదేశిస్తారు. కాని వారు యుద్ధబూటీ వ్యామోహంలో తమ స్థానాలను వదలి యుద్ధబూటీ ప్రోగుచేయటానికి వెళ్తారు. ఈ కార్యాన్నే ఖండిస్తూ, అల్లాహ్ (సు.తా.) అన్నాడు: "ఏ ప్రవక్త కూడా తన తోటివారికి అన్యాయం చేయడు." కాబట్టి వారు తమ ప్రవక్తయందు విశ్వాసముంచుకొని, బూటీలోని తమ హక్కు తమకు తప్పక దొరుకుతుందని, తమ చోట్లలో స్థిరంగా ఉండటమే వారి కర్తవ్యము. ఈ ఆయత్ ప్రతివ్యవహారానికి వర్తిస్తుంది.

88. చూడండి, 2:79 మరియు 3:78.

89. చూడండి, 12:109, 25:20 మరియు 41:6.

బోధిస్తున్నాడు; [90] మరియు వాస్తవానికి వారు ఇంతకు ముందు స్పష్టంగా మార్గభ్రష్టత్వంలో పడివున్నారు.

أَوَلَمَّا أَصَابَتْكُم مُّصِيبَةٌ قَدْ أَصَبْتُم مِّثْلَيْهَا قُلْتُمْ أَنَّىٰ هَٰذَا ۖ قُلْ هُوَ مِنْ عِندِ أَنفُسِكُمْ ۗ إِنَّ اللَّهَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿١٦٥﴾

165. ఏమయింది? మీ కొక చిన్న ఆపదే కదా కలిగింది! వాస్తవానికి మీరు, వారికి (మీ శత్రువులకు బద్ర్‌లో) ఇంతకు రెట్టింపు ఆపద కలిగించారు కదా![91] అయితే ఇప్పుడు: "ఇది ఎక్కడినుంచి వచ్చిందీ?" అని అంటున్నారా? వారితో ఇలా అను: "ఇది మీరు స్వయంగా తెచ్చుకున్నదే!" [92] నిశ్చయంగా అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَمَا أَصَابَكُمْ يَوْمَ الْتَقَى الْجَمْعَانِ فَبِإِذْنِ اللَّهِ وَلِيَعْلَمَ الْمُؤْمِنِينَ ﴿١٦٦﴾

166. మరియు (ఉ'హుద్ యుద్ధరంగంలో) రెండు సైన్యాలు ఎదుర్కొన్నప్పుడు, మీకు కలిగిన కష్టం, అల్లాహ్ అనుమతితోనే కలిగింది మరియు అది నిజమైన విశ్వాసులెవరో తెలుసు కోవటానికి -

وَلِيَعْلَمَ الَّذِينَ نَافَقُوا ۚ وَقِيلَ لَهُمْ تَعَالَوْا قَاتِلُوا فِي سَبِيلِ اللَّهِ أَوِ ادْفَعُوا ۖ قَالُوا لَوْ نَعْلَمُ قِتَالًا لَّاتَّبَعْنَاكُمْ ۗ هُمْ لِلْكُفْرِ يَوْمَئِذٍ أَقْرَبُ مِنْهُمْ لِلْإِيمَانِ ۚ يَقُولُونَ بِأَفْوَاهِهِم مَّا لَيْسَ فِي قُلُوبِهِمْ ۗ وَاللَّهُ أَعْلَمُ بِمَا يَكْتُمُونَ ﴿١٦٧﴾

167. మరియు కపటవిశ్వాసులు ఎవరో తెలుసుకోవటానికి. మరియు వారితో (కపట విశ్వాసులతో): "రండి అల్లాహ్ మార్గంలో యుద్ధంచేయండి, లేదా కనీసం మిమ్మల్ని మీరు రక్షించుకోండి!" [93] అని అన్నప్పుడు, వారు: "ఒకవేళ మాకు యుద్ధం జరుగుతుందని తెలిసివుంటే, మేము తప్పకుండా మీతోపాటు వచ్చి ఉండేవారం." అని జవాబిచ్చారు. ఆ రోజు వారు విశ్వాసాని కంటే అవిశ్వాసానికి దగ్గరగా

---

90. ఇక్కడ ప్రవక్త('అలైహిమ్ స.)ల మూడు ముఖ్య లక్ష్యాలు వివరించబడ్డాయి: (**1**) ఆయత్‌లను చదువటం మరియు వినిపించటం, (**2**) త'జ్కియా: అంటే మానవుల కర్మలను, విశ్వాసా('అఖాయద్)లను మరియు నడవడిక (అ'ఖ్‌లాఖ్)లను సరిదిద్దటం మరియు (**3**) గ్రంథాన్ని మరియు వివేకాన్ని బోధించటం.

91. ఉ'హుద్‌లో **70** మంది ముస్లింలు మరణించారు, కానీ బద్ర్‌లో **70** మంది ముష్రికులు మరణించారు, మరియు **70** మంది బందీలయ్యారు కదా!

92. అంటే దైవప్రవక్త ('స'అస) యొక్క ఆజ్ఞను పాలించక 'స'హాబా (ర'ది. అన్హుమ్)లు బూటీ కొరకు గుట్టపై నుండి తమ స్థానాలు వదలిపోయినందుకు ఈ ఆపదకు గురిఅయ్యారు.

93. చూడండి, **2:190-194**.

ఉన్నారు.[94] మరియు వారు తమ హృదయాలలో లేని మాటలను తమ నోళ్ళతో పలుకుతూ ఉన్నారు. మరియు వారు దాస్తున్నది అల్లాహ్‌కు బాగా తెలుసు.

الَّذِينَ قَالُوا لِإِخْوَانِهِمْ وَقَعَدُوا لَوْ أَطَاعُونَا مَا قُتِلُوا ۗ قُلْ فَادْرَءُوا عَنْ أَنفُسِكُمُ الْمَوْتَ إِن كُنتُمْ صَادِقِينَ ﴿١٦٨﴾

168. అలాంటి వారు తమ ఇండ్లలో కూర్చొని ఉండి (చంపబడిన) తమ సోదరులను గురించి ఇలా అన్నారు: "వారు గనక మా మాట వినిఉంటే చంపబడి ఉండేవారు కాదు!" నీవు వారితో: "మీరు సత్య వంతులే అయితే, మీకు మరణం రాకుండా మిమ్మల్ని మీరు తప్పించుకోండి!" అని చెప్పు.

وَلَا تَحْسَبَنَّ الَّذِينَ قُتِلُوا فِي سَبِيلِ اللَّهِ أَمْوَاتًا ۚ بَلْ أَحْيَاءٌ عِندَ رَبِّهِمْ يُرْزَقُونَ ﴿١٦٩﴾

169. మరియు అల్లాహ్ మార్గంలో చంపబడినవారిని మృతులుగా భావించకండి. వాస్తవానికి వారు సజీవులై, తమ ప్రభువువద్ద జీవనోపాధి పొందుతున్నారు.[95]

فَرِحِينَ بِمَا آتَاهُمُ اللَّهُ مِن فَضْلِهِ وَيَسْتَبْشِرُونَ بِالَّذِينَ لَمْ يَلْحَقُوا بِهِم مِّنْ خَلْفِهِمْ أَلَّا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿١٧٠﴾

170. అల్లాహ్ తనఅనుగ్రహంతోప్రసా దించిన దానితో(ప్రాణత్యాగంతో)వారుసంతోషంతోఉప్పొంగి పోతారు.[96] మరియు వారిని కలువక, వెనుక (బ్రతికి) ఉన్నవారి కొరకు (ఇవ్వబడిన శుభవార్తతో) వారు సంతోషపడుతూ ఉంటారు. ఎందు కంటే వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా! (**1/2**)

يَسْتَبْشِرُونَ بِنِعْمَةٍ مِّنَ اللَّهِ وَفَضْلٍ وَأَنَّ اللَّهَ لَا يُضِيعُ أَجْرَ الْمُؤْمِنِينَ ﴿١٧١﴾

171. * వారు అల్లాహ్ అనుగ్రహానికి, దాతృత్వానికి సంతోషపడుతూ ఉంటారు. మరియు నిశ్చయంగా, అల్లాహ్ విశ్వాసుల ప్రతిఫలాన్ని వ్యర్థంకానివ్వడు.

---

94. వారు 'అబ్దుల్లాహ్ ఇబ్నె ఉబయ్ తోటివారైన దాదాపు **300** మంది మునాఫిఖులు. వారు ఉ'హుద్ యుద్ధానికి సిద్ధపడిన తరువాత శత్రువులు **3000** మంది ఉన్నారని తెలుసుకొని భయపడి వెనుదిరిగిపోతారు.

95. చూడండి, **2:154**.

96. మరణించిన ఏ ప్రాణి కూడా అల్లాహ్ (సు.తా.) దగ్గర మంచిచోటు దొరికిన తరువాత భూలోకానికి తిరిగి రావటానికి ఇష్టపడదు. కానీ షహీద్ (అల్లాహుతా'ఆలా మార్గంలో చంపబడినవాడు) భూలోకానికి తిరిగిరావటానికి ఇష్టపడతాడు. ఎందుకంటే అతడు షహాదత్ యొక్క గొప్ప ప్రతిఫలాన్ని చూసిఉంటాడు. (ముస్నద్ అ'హ్మద్ **3/126**, 'స.ముస్లిం). కాని అది అసంభవం.

172. ఎవరైతే గాయపడిన తరువాత కూడా అల్లాహ్ మరియు సందేశహరుని (ఆజ్ఞలను) పాటిస్తారో;[97] వారిలో ఎవరైతే, సత్కార్యాలు చేశారో, మరియు దైవభీతి కలిగిఉన్నారో, వారికి గొప్ప ప్రతిఫలం ఉంది.

الَّذِينَ اسْتَجَابُوا لِلَّهِ وَالرَّسُولِ مِنْ بَعْدِ مَا أَصَابَهُمُ الْقَرْحُ ۚ لِلَّذِينَ أَحْسَنُوا مِنْهُمْ وَاتَّقَوْا أَجْرٌ عَظِيمٌ ﴿١٧٢﴾

173. వారితో (విశ్వాసులతో) ప్రజలు: "వాస్తవానికి, మీకు వ్యతిరేకంగా పెద్ద జనసమూహాలు కూర్చబడి ఉన్నాయి, కావున మీరు వారికి భయపడండి." అని అన్నప్పుడు, వారి విశ్వాసం మరింత అధికమే అయింది. మరియు వారు: "మాకు అల్లాహ్ యే చాలు మరియు ఆయనే సర్వోత్తమమైన కార్యసాధకుడు."[98] అని అన్నారు.[99]

الَّذِينَ قَالَ لَهُمُ النَّاسُ إِنَّ النَّاسَ قَدْ جَمَعُوا لَكُمْ فَاخْشَوْهُمْ فَزَادَهُمْ إِيمَانًا وَقَالُوا حَسْبُنَا اللَّهُ وَنِعْمَ الْوَكِيلُ ﴿١٧٣﴾

174. ఈ విధంగా వారు అల్లాహ్ ఉపకారాలు మరియు అనుగ్రహాలతో (యుద్ధ రంగంనుండి) తిరిగి వచ్చారు, వారికెలాంటి హాని కలుగలేదు మరియు వారు అల్లాహ్ అభీష్టాన్నీ అనుసరించారు. మరియు అల్లాహ్ ఎంతో అనుగ్రహుడు, సర్వోత్తముడు.

فَانْقَلَبُوا بِنِعْمَةٍ مِنَ اللَّهِ وَفَضْلٍ لَمْ يَمْسَسْهُمْ سُوءٌ وَاتَّبَعُوا رِضْوَانَ اللَّهِ ۗ وَاللَّهُ ذُو فَضْلٍ عَظِيمٍ ﴿١٧٤﴾

---

97. మక్కా ముష్రికులు ఉ'హుద్ యుద్ధరంగం నుండి వెనుదిరిగి కొంతదూరం పోయిన తరువాత: "మేము భీతిపరులైన ముస్లిములను, పూర్తిగా అణచకుండానే తిరిగివచ్చి తప్పుచేశాము. **300** మైళ్ళ నుండి వచ్చికూడా యుద్ధఖైదీలను గానీ, విజయధనం గానీ, పొందకుండా తిరిగిపోతున్నాము. కావున తిరిగి మదీనాపై దాడి చేద్దామని, సమాలోచనలు చేస్తారు. కాని వారికి ధైర్యం చాలదు. దైవప్రవక్త ('స'అస) కూడా పారిపోయే శత్రువును వెంబడించి నశింపజేయాలని, **70** మంది వీరులను తీసుకొని వారు గాయపడి ఉన్నా తయారయ్యి వారిని వెంబడిస్తారు. వారు మదీనా నుండి **8** మైళ్ళ దూరంలో ఉన్న 'హమ్రా' అల్- అసద్ అనే ప్రాంతం వరకు పోతారు. శత్రువులను పొందక, వారిక మరలిరారని నిశ్చితులైనతరువాత తిరిగి వస్తారు.

98. అల్-వకీలు(53): ***The Trustee,*** *కార్యసాధకుడు.* Overseer, Guardian, Disposer of affairs, కార్యకర్త, సంరక్షకుడు, కార్యనిర్వాహకుడు, సాక్షి, బాధ్యుడు, ధర్మకర్త, మొదలైన అర్థాలున్నాయి. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి. చూడండి, **4:109, 6:102, 11:12, 17:2**.

99. చూడండి, 'స.బు'ఖారీ, పు-**6**, 'హదీస్' నం. **86, 87**.

175. నిశ్చయంగా షై'తానే తన మిత్రుల గురించి మీలో భయం పుట్టిస్తాడు. కావున మీరు వారికి భయపడకండి. మరియు మీరు విశ్వాసులే అయితే, కేవలం నాకే భయపడండి.

إِنَّمَا ذَٰلِكُمُ الشَّيْطَٰنُ يُخَوِّفُ أَوْلِيَآءَهُۥ فَلَا تَخَافُوهُمْ وَخَافُونِ إِن كُنتُم مُّؤْمِنِينَ ١٧٥

176. మరియు సత్యతిరస్కారం కొరకు పోటీచేసేవారు నిన్ను ఖేదానికి గురిచేయ నివ్వరాదు. నిశ్చయంగా, వారు అల్లాహ్‌కు ఎలాంటి నష్టం కలిగించలేరు. పరలోక సుఖంలో అల్లాహ్, వారికెలాంటి భాగం ఇవ్వదలచుకోలేదు. మరియు వారికి ఘోరమైన శిక్ష ఉంటుంది.

وَلَا يَحْزُنكَ الَّذِينَ يُسَٰرِعُونَ فِي الْكُفْرِ ۚ إِنَّهُمْ لَن يَضُرُّوا اللَّهَ شَيْـًٔا ۗ يُرِيدُ اللَّهُ أَلَّا يَجْعَلَ لَهُمْ حَظًّا فِي الْءَاخِرَةِ ۖ وَلَهُمْ عَذَابٌ عَظِيمٌ ١٧٦

177. నిశ్చయంగా, విశ్వాసానికి బదులుగా సత్యతిరస్కారాన్ని కొనేవారు అల్లాహ్‌కు ఎలాంటి నష్టం కలిగించలేరు. మరియు వారికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

إِنَّ الَّذِينَ اشْتَرَوُا الْكُفْرَ بِالْإِيمَٰنِ لَن يَضُرُّوا اللَّهَ شَيْـًٔا وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ١٧٧

178. మరియు వాస్తవానికి మేము ఇస్తున్న ఈ వ్యవధిని సత్యతిరస్కారులు తమకు మేలైనదిగా భావించకూడదు. వాస్తవానికి, మేము ఇస్తున్న ఈ వ్యవధి వారి పాపాలు అధికమవటానికే![100] మరియు వారికి అవమానకరమైన శిక్ష ఉంటుంది.

وَلَا يَحْسَبَنَّ الَّذِينَ كَفَرُوٓا أَنَّمَا نُمْلِي لَهُمْ خَيْرٌ لِّأَنفُسِهِمْ ۚ إِنَّمَا نُمْلِي لَهُمْ لِيَزْدَادُوٓا إِثْمًا ۚ وَلَهُمْ عَذَابٌ مُّهِينٌ ١٧٨

179. అల్లాహ్ విశ్వాసులను, మీరు (సత్య తిరస్కారులు) ఇప్పుడు ఉన్నస్థితిలో, ఏ మాత్రమూ ఉండనివ్వడు. ఆయన దుష్టులను సత్పురుషుల నుండి తప్పకుండా వేరుచేస్తాడు. మరియు అగోచర విషయాలను మీకు తెలపడం అల్లాహ్ విధానం కాదు, దీనికోసం అల్లాహ్ తన ప్రవక్తలలో నుండి తానుకోరిన వారిని ఎన్నుకుంటాడు.[101] కావున మీరు అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తలను విశ్వసించండి. మరియు ఒకవేళ మీరు విశ్వసించి, దైవభీతి గలిగి ఉంటే, మీకు గొప్ప ప్రతిఫలం ఉంటుంది.

مَّا كَانَ اللَّهُ لِيَذَرَ الْمُؤْمِنِينَ عَلَىٰ مَآ أَنتُمْ عَلَيْهِ حَتَّىٰ يَمِيزَ الْخَبِيثَ مِنَ الطَّيِّبِ ۗ وَمَا كَانَ اللَّهُ لِيُطْلِعَكُمْ عَلَى الْغَيْبِ وَلَٰكِنَّ اللَّهَ يَجْتَبِي مِن رُّسُلِهِۦ مَن يَشَآءُ ۖ فَءَامِنُوا بِاللَّهِ وَرُسُلِهِۦ ۚ وَإِن تُؤْمِنُوا وَتَتَّقُوا فَلَكُمْ أَجْرٌ عَظِيمٌ ١٧٩

---

100. చూడండి, **23:55, 56**.

101. చూడండి, **9:26,27, 101**.

180. అల్లాహ్ తన అనుగ్రహంతో ప్రసాదించినదానిలో లోభం వహించే వారు, తమకది (లోభమే) మేలైనదని భావించరాదు, వాస్తవానికి అది వారికొరకు ఎంతో హానికరమైనది. వారు తమ లోభత్వంతో కూడబెట్టినదంతా, తీర్పు దినమున వారి మెడలచుట్టు కట్టబడుతుంది.[102] మరియు భూమ్యాకాశాల వారసత్వం అల్లాహ్‌కే చెందుతుంది. మరియు మీరు చేస్తున్నదంతా అల్లాహ్ ఎరుగును.

وَلَا يَحْسَبَنَّ الَّذِينَ يَبْخَلُونَ بِمَا آتَاهُمُ اللَّهُ مِن فَضْلِهِ هُوَ خَيْرًا لَّهُم بَلْ هُوَ شَرٌّ لَّهُمْ سَيُطَوَّقُونَ مَا بَخِلُوا بِهِ يَوْمَ الْقِيَامَةِ وَلِلَّهِ مِيرَاثُ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ﴿١٨٠﴾

181. "నిశ్చయంగా, అల్లాహ్ పేదవాడు మరియు మేము ధనవంతులము."[103] అని చెప్పే, వారి మాటలను వాస్తవంగా అల్లాహ్ విన్నాడు. వారు పలుకుతున్నది మరియు అన్యాయంగా ప్రవక్తలను వధించినది మేము వ్రాసిపెడుతున్నాము. మరియు (పునరుత్థాన దినమున) వారితో మేము ఇలా అంటాము: "దహించే అగ్ని శిక్షను రుచిచూడండి!"

لَّقَدْ سَمِعَ اللَّهُ قَوْلَ الَّذِينَ قَالُوا إِنَّ اللَّهَ فَقِيرٌ وَنَحْنُ أَغْنِيَاءُ سَنَكْتُبُ مَا قَالُوا وَقَتْلَهُمُ الْأَنبِيَاءَ بِغَيْرِ حَقٍّ وَنَقُولُ ذُوقُوا عَذَابَ الْحَرِيقِ ﴿١٨١﴾

182. ఇది మీ చేతులారా మీరు చేసి పంపుకున్న కర్మల ఫలితం. నిశ్చయంగా, అల్లాహ్ తన దాసులకు ఎలాంటి అన్యాయం చేసేవాడు కాడు!

ذَٰلِكَ بِمَا قَدَّمَتْ أَيْدِيكُمْ وَأَنَّ اللَّهَ لَيْسَ بِظَلَّامٍ لِّلْعَبِيدِ ﴿١٨٢﴾

183. "అగ్ని (ఆకాశం నుండి దిగివచ్చి) బలి (ఖుర్బానీ)ని మా సమక్షంలో తిననంత వరకు మేము ఎవరినీ ప్రవక్తగా స్వీకరించగూడదని అల్లాహ్ మాతో వాగ్దానం తీసుకున్నాడు." అని పలికే వారితో (యూదులతో) ఇలా అను: "వాస్తవానికి నాకు పూర్వం మీవద్దకు చాలామంది ప్రవక్తలు స్పష్టమైన ఎన్నో నిదర్శనాలను తీసుకువచ్చారు; మరియు మీరు ప్రస్తావించే ఈ నిదర్శనాన్ని కూడా! మీరు సత్యవంతులే అయితే, మీరు వారిని ఎందుకు హత్యచేశారు?"[104]

الَّذِينَ قَالُوا إِنَّ اللَّهَ عَهِدَ إِلَيْنَا أَلَّا نُؤْمِنَ لِرَسُولٍ حَتَّىٰ يَأْتِيَنَا بِقُرْبَانٍ تَأْكُلُهُ النَّارُ قُلْ قَدْ جَاءَكُمْ رُسُلٌ مِّن قَبْلِي بِالْبَيِّنَاتِ وَبِالَّذِي قُلْتُمْ فَلِمَ قَتَلْتُمُوهُمْ إِن كُنتُمْ صَادِقِينَ ﴿١٨٣﴾

---

102. చూడండి, 'స.బు'ఖారీ, 'హ.నం. 4565.
103. చూడండి, 2:245.
104. చూడండి, 2:61.

184. (ఓ ప్రవక్తా!) ఒకవేళ వారు నిన్ను అసత్యవాదుడవని తిరస్కరిస్తే, నీవు (ఆశ్చర్య పడకు); వాస్తవానికి నీకు ముందు ప్రత్యక్ష నిదర్శనాలను, 'స'హీఫాలను ('జుబుర్‌లను) మరియు జ్యోతిని ప్రసాదించే గ్రంథాన్ని తీసుకువచ్చిన చాలా మంది ప్రవక్తలు కూడా అసత్యవాదులని తిరస్కరించబడ్డారు.

فَإِنْ كَذَّبُوكَ فَقَدْ كُذِّبَ رُسُلٌ مِّن قَبْلِكَ جَآءُو بِٱلْبَيِّنَٰتِ وَٱلزُّبُرِ وَٱلْكِتَٰبِ ٱلْمُنِيرِ ﴿١٨٤﴾

185. ప్రతి ప్రాణి చావును చవిచూస్తుంది. మరియు నిశ్చయంగా, తీర్పుదినమున మీ కర్మల ఫలితం మీకు పూర్తిగా ఇవ్వబడుతుంది. కావున ఎవడునరకాగ్నినుండితప్పించబడిస్వర్గంలోప్రవేశ పెట్టబడతాడో! వాస్తవానికి, వాడే సఫలీకృతుడు. మరియు ఇహలోక జీవితం కేవలం మోసపుచ్చే సుఖానుభవం మాత్రమే! (5/8)

كُلُّ نَفْسٍ ذَآئِقَةُ ٱلْمَوْتِ ۗ وَإِنَّمَا تُوَفَّوْنَ أُجُورَكُمْ يَوْمَ ٱلْقِيَٰمَةِ ۖ فَمَن زُحْزِحَ عَنِ ٱلنَّارِ وَأُدْخِلَ ٱلْجَنَّةَ فَقَدْ فَازَ ۗ وَمَا ٱلْحَيَوٰةُ ٱلدُّنْيَآ إِلَّا مَتَٰعُ ٱلْغُرُورِ ﴿١٨٥﴾

186. * నిశ్చయంగా మీరు, మీ ధన ప్రాణాలతో పరీక్షింపబడతారు. మరియు నిశ్చయంగా, మీకు పూర్వం గ్రంథం ప్రసాదించ బడిన వారి నుండి మరియు అల్లాహ్‌కు భాగ స్వాములు (సాటి) కల్పించిన వారి నుండి, మీరు అనేక వేదన కలిగించే మాటలు వింటుంటారు. కానీ, ఒకవేళ మీరు ఓర్పు వహించి, దైవభీతి కలిగి ఉంటే! నిశ్చయంగా, అది ఎంతో సాహ సంతో కూడిన కార్యం.[105]

لَتُبْلَوُنَّ فِىٓ أَمْوَٰلِكُمْ وَأَنفُسِكُمْ وَلَتَسْمَعُنَّ مِنَ ٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَٰبَ مِن قَبْلِكُمْ وَمِنَ ٱلَّذِينَ أَشْرَكُوٓا۟ أَذًى كَثِيرًا ۚ وَإِن تَصْبِرُوا۟ وَتَتَّقُوا۟ فَإِنَّ ذَٰلِكَ مِنْ عَزْمِ ٱلْأُمُورِ ﴿١٨٦﴾

187. మరియు అల్లాహ్, గ్రంథప్రజలతో: "దీనిని (దైవప్రవక్త ము'హమ్మద్ రానున్నాడు అనే సత్యాన్ని) ప్రజలకు తెలియజేయండి మరియు దానిని దాచకండి." అని, చేయించిన ప్రమాణాన్ని (జ్ఞాపకం చేసుకోండి). కాని వారు దానిని తమ వీపులవెనుక పడవేసి దానికి బదులుగా స్వల్పమూల్యాన్ని పొందారు, వారి ఈ వ్యాపారం ఎంత నీచమైనది!

وَإِذْ أَخَذَ ٱللَّهُ مِيثَٰقَ ٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَٰبَ لَتُبَيِّنُنَّهُۥ لِلنَّاسِ وَلَا تَكْتُمُونَهُۥ فَنَبَذُوهُ وَرَآءَ ظُهُورِهِمْ وَٱشْتَرَوْا۟ بِهِۦ ثَمَنًا قَلِيلًا ۖ فَبِئْسَ مَا يَشْتَرُونَ ﴿١٨٧﴾

---

105. చూడండి, 2:155 మరియు 'స.బు'ఖారీ కితాబ్ అత్-తఫ్సీర్.

188. ఎవరైతే తాము చేసిన పనికి సంతోషపడుతూ, తాము చేయని పనికి ప్రశంసలు లభిస్తాయని కోరుతారో, వారు శిక్ష నుండి తప్పించుకోగలరని నీవు భావించకు. మరియు వారికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

لَا تَحْسَبَنَّ الَّذِيْنَ يَفْرَحُوْنَ بِمَآ اَتَوْا وَّيُحِبُّوْنَ اَنْ يُّحْمَدُوْا بِمَا لَمْ يَفْعَلُوْا فَلَا تَحْسَبَنَّهُمْ بِمَفَازَةٍ مِّنَ الْعَذَابِ ۚ وَلَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿١٨٨﴾

189. మరియు భూమ్యాకాశాల సామ్రాజ్యాధిపత్యం కేవలం అల్లాహ్‌కే చెందినది. మరియు అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

وَلِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۗ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿١٨٩﴾

190. నిశ్చయంగా, భూమ్యాకాశాల సృష్టిలో మరియు రేయింబవళ్ళ అను క్రమంలో (ఒకదాని తరువాత ఒకటి రావడం మరియు వాటి హెచ్చుతగ్గులలో), బుద్ధి మంతుల కొరకు ఎన్నోసూచనలు (ఆయాత్) ఉన్నాయి;

اِنَّ فِيْ خَلْقِ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَاخْتِلَافِ الَّيْلِ وَالنَّهَارِ لَاٰيٰتٍ لِّاُولِي الْاَلْبَابِ ﴿١٩٠﴾

191. ఎవరైతే నిలుచున్నా, కూర్చున్నా, పరుండినా, అన్నివేళలా అల్లాహ్‌ను స్మరిస్తారో, భూమ్యాకాశాల నిర్మాణాన్ని గురించి ఆలోచిస్తారో! (వారు ఇలా ప్రార్థిస్తారు): "ఓ మా ప్రభూ! నీవు దీనిని (ఈ విశ్వాన్ని) వ్యర్థంగా సృష్టించ లేదు, నీవు సర్వలోపాలకు అతీతుడవు, మమ్మల్ని నరకాగ్ని శిక్షనుండి కాపాడు.[106]

الَّذِيْنَ يَذْكُرُوْنَ اللّٰهَ قِيٰمًا وَّقُعُوْدًا وَّعَلٰى جُنُوْبِهِمْ وَيَتَفَكَّرُوْنَ فِيْ خَلْقِ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ رَبَّنَا مَا خَلَقْتَ هٰذَا بَاطِلًا ۚ سُبْحٰنَكَ فَقِنَا عَذَابَ النَّارِ ﴿١٩١﴾

192. "ఓ మా ప్రభూ! నీవు ఎవడిని నరకాగ్నిలోపడవేస్తావో వాస్తవంగా వానిని నీవు అవమానపరిచావు. మరియు దుర్మార్గులకు సహాయకులు ఎవ్వరూ ఉండరు.

رَبَّنَآ اِنَّكَ مَنْ تُدْخِلِ النَّارَ فَقَدْ اَخْزَيْتَهٗ ۗ وَمَا لِلظّٰلِمِيْنَ مِنْ اَنْصَارٍ ﴿١٩٢﴾

106. చూడండి, 10:5.

رَبَّنَآ إِنَّنَا سَمِعْنَا مُنَادِيًا يُّنَادِي
لِلْإِيمَانِ أَنْ آمِنُوا بِرَبِّكُمْ فَآمَنَّا ۚ رَبَّنَا
فَاغْفِرْ لَنَا ذُنُوبَنَا وَكَفِّرْ عَنَّا سَيِّئَاتِنَا
وَتَوَفَّنَا مَعَ الْأَبْرَارِ ﴿١٩٣﴾

193. "ఓ మా ప్రభూ! నిశ్చయంగా, మేము: 'మీ ప్రభువును విశ్వసించండి.' అని విశ్వాసం వైపుకు పిలిచే అతని (ము'హమ్మద్) యొక్క పిలుపు విని, విశ్వసించాము. ఓ మా ప్రభూ! మా పాపాలను క్షమించు మరియు మాలో ఉన్న చెడులను మానుండి తొలగించు మరియు పుణ్యాత్ములతో (ధర్మనిష్ఠాపరులతో) మమ్మల్ని మరణింపజెయ్యి!

رَبَّنَا وَآتِنَا مَا وَعَدتَّنَا عَلَىٰ رُسُلِكَ وَلَا تُخْزِنَا يَوْمَ
الْقِيَامَةِ ۗ إِنَّكَ لَا تُخْلِفُ الْمِيعَادَ ﴿١٩٤﴾

194. "ఓ మా ప్రభూ! మరియు నీ ప్రవక్తల ద్వారా నీవు మాకు చేసిన వాగ్దానాలను పూర్తిచేయి మరియు తీర్పుదినమున మమ్మల్ని అవమాన పరచకు. నిశ్చయంగా, నీవు నీ వాగ్దానాలను భంగంచేయవు."

فَاسْتَجَابَ لَهُمْ رَبُّهُمْ أَنِّي لَا أُضِيعُ عَمَلَ عَامِلٍ
مِّنكُم مِّن ذَكَرٍ أَوْ أُنثَىٰ ۖ بَعْضُكُم مِّن بَعْضٍ ۖ
فَالَّذِينَ هَاجَرُوا وَأُخْرِجُوا مِن دِيَارِهِمْ وَأُوذُوا
فِي سَبِيلِي وَقَاتَلُوا وَقُتِلُوا لَأُكَفِّرَنَّ عَنْهُمْ
سَيِّئَاتِهِمْ وَلَأُدْخِلَنَّهُمْ جَنَّاتٍ تَجْرِي مِن تَحْتِهَا
الْأَنْهَارُ ثَوَابًا مِّنْ عِندِ اللَّهِ ۗ وَاللَّهُ عِندَهُ
حُسْنُ الثَّوَابِ ﴿١٩٥﴾

195. అప్పుడు సమాధానంగా వారి ప్రభువు, వారితో ఇలా అంటాడు: "మీలో పురుషులు గానీ, స్త్రీలు గానీ చేసిన కర్మలను నేను వ్యర్థం కానివ్వను. మీరందరూ ఒకరికొకరు (సమానులు).[107] కనుక నా కొరకు, తమ దేశాన్ని విడిచిపెట్టి వలసపోయినవారు, తమ గృహాలనుండి తరిమివేయబడి (నిరాశ్రయులై, దేశ దిమ్మరులై), నా మార్గంలో పలుకష్టాలు పడిన వారు మరియు నా కొరకు పోరాడిన వారు మరియు చంపబడిన వారు; నిశ్చయంగా, ఇలాంటి వారందరి చెడులను వారినుండి తుడిచివేస్తాను. మరియు నిశ్చయంగా, వారిని క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింప జేస్తాను; ఇది అల్లాహ్ వద్ద వారికి లభించే ప్రతిఫలం. మరియు అల్లాహ్! ఆయన వద్దనే ఉత్తమ ప్రతిఫలం ఉంది."

---

107. అంటే కర్మలకు ఫలితాలిచ్చే విషయంలో స్త్రీ పురుషుల మధ్య ఎలాంటి భేదభావం ఉండదు. ప్రతి ఒక్కరికి వారి కర్మలకు తగిన ప్రతిఫలమివ్వబడుతుంది. ఎవ్వరికీ రవ్వంత అన్యాయం కూడా జరుగదు.

196. (ఓ ప్రవక్తా!) దేశాలలో సత్య తిరస్కారుల సంచారం, నిన్ను మోసంలో పడవేయకూడదు![108]

لَا يَغُرَّنَّكَ تَقَلُّبُ الَّذِينَ كَفَرُوا فِي الْبِلَادِ ﴿١٩٦﴾

197. ఇది వారికి కొద్దిపాటి సుఖం మాత్రమే! తరువాత వారి ఆశ్రయం నరకమే. మరియు అది అతి అధ్వాన్నమైన నివాసస్థలము.

مَتَاعٌ قَلِيلٌ ثُمَّ مَأْوَاهُمْ جَهَنَّمُ ۚ وَبِئْسَ الْمِهَادُ ﴿١٩٧﴾

198. కాని ఎవరైతే తమ ప్రభువునందు భయభక్తులు కలిగిఉంటారో, వారికి క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలుంటాయి. అందులో వారు అల్లాహ్ ఆతిథ్యం పొందుతూ శాశ్వతంగా ఉంటారు. మరియు పుణ్యాత్ములకు (ధర్మనిష్ఠాపరులకు) అల్లాహ్ దగ్గర ఉన్నదే ఎంతో శ్రేష్ఠమైనది!

لَٰكِنِ الَّذِينَ اتَّقَوْا رَبَّهُمْ لَهُمْ جَنَّاتٌ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا نُزُلًا مِنْ عِنْدِ اللَّهِ ۗ وَمَا عِنْدَ اللَّهِ خَيْرٌ لِلْأَبْرَارِ ﴿١٩٨﴾

199. మరియు నిశ్చయంగా, గ్రంథ ప్రజలలో, కొందరు అల్లాహ్‌ను విశ్వసిస్తారు. మరియు వారు మీకు అవతరింపజేయబడిన దానిని మరియు వారికి అవతరింప జేయబడిన దానిని (సందేశాన్ని) విశ్వసించి, అల్లాహ్‌కు వినమ్రులై, అల్లాహ్ సూక్తులను స్వల్పమైన మూల్యానికి అమ్ముకోరు.[109] అలాంటి వారికి వారి ప్రభువు వద్ద ప్రతిఫలం ఉంది. నిశ్చయంగా, అల్లాహ్ లెక్క తీసుకోవటంలో అతి శీఘ్రుడు.

وَإِنَّ مِنْ أَهْلِ الْكِتَابِ لَمَنْ يُؤْمِنُ بِاللَّهِ وَمَا أُنْزِلَ إِلَيْكُمْ وَمَا أُنْزِلَ إِلَيْهِمْ خَاشِعِينَ لِلَّهِ لَا يَشْتَرُونَ بِآيَاتِ اللَّهِ ثَمَنًا قَلِيلًا ۗ أُولَٰئِكَ لَهُمْ أَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ ۗ إِنَّ اللَّهَ سَرِيعُ الْحِسَابِ ﴿١٩٩﴾

---

108. చూడండి, **40:4, 10:69, 70** మరియు **31:24**.

109. ఈ ఆయత్‌లో దైవప్రవక్త ము'హమ్మద్('స'అస)ను విశ్వసించిన పూర్వగ్రంథ ప్రజలను గురించి చెప్పబడింది. ఉదా: 'అబ్దుల్లాహ్ బిన్ సల్లామ్, మరియు సల్మాన్ ఫార్సీ మొదలైనవారు (ర'ది.'అన్హుమ్). వారిలో దాదాపు **10** మంది మాత్రమే యూదులు, కాని క్రైస్తవులు అధిక సంఖ్యలో ఉండిరి. (ఇబ్నె-కసీ'ర్).

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱصْبِرُوا۟ وَصَابِرُوا۟ وَرَابِطُوا۟ وَٱتَّقُوا۟ ٱللَّهَ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿٢٠٠﴾

200. ఓ విశ్వాసులారా! సహనం వహించండి, మరియు (మిథ్యావాదుల ముందు) స్థైర్యాన్ని చూపండి. మరియు (మాటువేసి ఉండవలసిన చోట) స్థిరంగా ఉండండి. మరియు అల్లాహ్ పట్ల భయ భక్తులు కలిగి ఉండండి, అప్పుడే మీరు సాఫల్యం పొందగలరని ఆశించ వచ్చు![110] **(3/4)**

*****

110. ఈ ఆయత్ తాత్పర్యం ఈ విధంగా కూడా చేయబడింది: "ఓ విశ్వాసులారా (మీ శత్రువుల కంటే ఎక్కువ) సహనం వహించండి మరియు సాహసం చూపించండి మరియు యుద్ధ రంగంలో దృఢచిత్తులై (మీ సరిహద్దులను కాపాడుతూ) ఉండండి. మరియు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి, అప్పుడే మీరు సాఫల్యం పొందగలరని ఆశించవచ్చు!"

ఈ ఆయత్ తాత్పర్యం ము'హమ్మద్ జూనాగఢి (ర'హ్మ) గారు, ఈ విధంగా కూడా చేశారు: "ఓ విశ్వాసులారా! మీ పాదాలను తడబడనివ్వకండి మరియు ఒకరికొకరు సహాయపడండి. జిహాద్ కొరకు సిద్ధంగా ఉండండి మరియు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి, అప్పుడే మీరు సాఫల్యం పొందగలరని ఆశించవచ్చు!"

***

4. సూరహ్ అన్-నిసా'

سُورَةُ النِّسَاءِ

నిసాఉ'న్: స్త్రీలు. ఈ సూరహ్‌లో ఎన్నో ఆయతులు స్త్రీల హక్కులు, వారసత్వం, వివాహ సంబంధాలు మొదలైనవాటిని గురించి ఉన్నాయి. ఇది పూర్తిగా మదీనాలో అవతరింప జేయబడింది. ఇందులో **176** ఆయతులున్నాయి. దీని పేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది ఉ'హుద్ యుద్ధం తరువాత అవతరింపజేయబడింది, బహుశా **4**వ హిజ్రీలో, అల్ అ'హ్'జాబ్ (**33**) మరియు అల్ ముమ్‌త'హినహ్ (**60**) సూరాహ్‌ల తరువాత. ఇందులో ఐదుఆయతులు ఎంతో ఘనతగలవి ఉన్నాయి. అవి **31, 40, 48, 64** మరియు **110**.

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُواْ رَبَّكُمُ ٱلَّذِي خَلَقَكُم مِّن نَّفۡسٖ وَٰحِدَةٖ وَخَلَقَ مِنۡهَا زَوۡجَهَا وَبَثَّ مِنۡهُمَا رِجَالٗا كَثِيرٗا وَنِسَآءٗۚ وَٱتَّقُواْ ٱللَّهَ ٱلَّذِي تَسَآءَلُونَ بِهِۦ وَٱلۡأَرۡحَامَۚ إِنَّ ٱللَّهَ كَانَ عَلَيۡكُمۡ رَقِيبٗا ١

1. * ఓ మానవులారా! మీ ప్రభువుపట్ల భయభక్తులు కలిగి ఉండండి; ఆయన మిమ్మల్ని ఒకేప్రాణి (ఆదమ్) నుండి సృష్టించాడు; మరియు ఆయనే దాని (ఆ ప్రాణి) నుండి దాని జంట(హవ్వా)ను సృష్టించాడు మరియు వారిద్దరి నుండి అనేక పురుషులను మరియు స్త్రీలను వ్యాపింపజేశాడు. మరియు ఆ అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి, ఎవరి ద్వారానైతే (పేరుతోనైతే) మీరు మీపరస్పర (హక్కులను) కోరుతారో. మరియు మీ బంధుత్వాలను గౌరవించండి (త్రెంచకండి).[1] నిశ్చయంగా, అల్లాహ్ మిమ్మల్ని సదా కనిపెట్టుకొని[2] ఉన్నాడు.

وَءَاتُواْ ٱلۡيَتَٰمَىٰٓ أَمۡوَٰلَهُمۡۖ وَلَا تَتَبَدَّلُواْ ٱلۡخَبِيثَ بِٱلطَّيِّبِۖ وَلَا تَأۡكُلُوٓاْ أَمۡوَٰلَهُمۡ إِلَىٰٓ أَمۡوَٰلِكُمۡۚ إِنَّهُۥ كَانَ حُوبٗا كَبِيرٗا ٢

2. మరియు అనాథుల ఆస్తిపాస్తులను వారికి తిరిగి ఇవ్వండి. మరియు (మీ) చెడ్డ వస్తువులను (వారి) మంచి వస్తువులతో మార్చకండి. మరియు వారి ఆస్తులను మీ ఆస్తులతో కలిపి తినివేయకండి. నిశ్చయంగా, ఇది గొప్పనేరం (పాపం).

---

1. అల్-అర్'హాము, ర'హిమున్ యొక్క బహువచనం: అంటే గర్భకోశం. దాని నుండియే బంధుత్వాలు ఏర్పడుతాయి. కాబట్టి: "బంధుత్వాలను గౌరవించండి (త్రెంచకండి) మరియు వారి (బంధువుల) హక్కులను చెల్లించండి." అని ఎన్నో హదీసులు ఉన్నాయి.

2. రఖీబున్ (అర్-రఖీబు-**44**): చూడండి, **5:117**. ***The Observer,*** పరిశీలకుడు. Watcher, Guardian, Keeper from whom nothing is hidden. కనిపెట్టుకొని ఉండేవాడు, గమనించే వాడు. ఇది అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

وَإِنْ خِفْتُمْ أَلَّا تُقْسِطُوا فِي الْيَتَامَىٰ فَانكِحُوا مَا طَابَ لَكُم مِّنَ النِّسَاءِ مَثْنَىٰ وَثُلَاثَ وَرُبَاعَ ۖ فَإِنْ خِفْتُمْ أَلَّا تَعْدِلُوا فَوَاحِدَةً أَوْ مَا مَلَكَتْ أَيْمَانُكُمْ ۚ ذَٰلِكَ أَدْنَىٰ أَلَّا تَعُولُوا ﴿٣﴾

3. మరియు అనాథ బాలికలకు న్యాయం చేయలేమనే భయం మీకు ఉంటే, మీకు నచ్చిన (ఇతర) స్త్రీలను ఇద్దరినిగానీ, ముగ్గురినిగానీ, నలుగురినిగానీ వివాహం చేసుకోండి. అయితే వారితో న్యాయంగావ్యవహరించలేమనేభయం మీకు ఉంటే, ఒకామెను మాత్రమే;[3] లేదా మీ స్వాధీనంలోనున్న వారిని (బానిస స్త్రీలను దాంపత్యంలోకి) తీసుకోండి.[4] ఒకే వైపునకు మొగ్గకుండా (అన్యాయవర్తన నుండి దూరంగా ఉండటానికి) ఇదే సముచితమైన మార్గం.

وَآتُوا النِّسَاءَ صَدُقَاتِهِنَّ نِحْلَةً ۚ فَإِن طِبْنَ لَكُمْ عَن شَيْءٍ مِّنْهُ نَفْسًا فَكُلُوهُ هَنِيئًا مَّرِيئًا ﴿٤﴾

4. మరియు స్త్రీలకు వారి స్త్రీశుల్కం (మహ్ర్) సహృదయంతో ఇవ్వండి. కాని వారు తమంతటతామే సంతోషంగా కొంతభాగాన్ని మీకు విడిచిపెడితే, దానిని సంతోషంగా, స్వేచ్ఛగా అనుభవించండి (తినండి).

وَلَا تُؤْتُوا السُّفَهَاءَ أَمْوَالَكُمُ الَّتِي جَعَلَ اللَّهُ لَكُمْ قِيَامًا وَارْزُقُوهُمْ فِيهَا وَاكْسُوهُمْ وَقُولُوا لَهُمْ قَوْلًا مَّعْرُوفًا ﴿٥﴾

5. మరియు అల్లాహ్ మీకు నిర్వహించటానికి అప్పగించిన ఆస్తులను, అవివేకులుగా ఉన్నప్పుడు (అనాథులకు) అప్పగించకండి.[5] దానినుండి వారికి అన్నవస్త్రాలు ఇస్తూఉండండి. మరియు వారితో వాత్సల్యంతో మాట్లాడండి.

---

3. ఇక్కడ స్పష్టంగా చెప్పబడింది: "మీరు వారి (స్త్రీల) మధ్య న్యాయం చేయలేమనే భయం ఉంటే ఒకామెను మాత్రమే వివాహమాడండి." అని. నలుగురికంటే ఎక్కువ వివాహమాడ కండని మరియు అంతకంటే ఎక్కువ భార్యలను ఏక కాలంలో ఉంచుకోరాదని, దివ్య ఖుర్ఆన్ తప్ప, ఇతర ఏ మత గ్రంథంలో కూడా వ్రాయబడ లేదు. అందుకే పూర్వకాలంలో చాలామంది భార్యలు ఉండటం అన్ని ధర్మాల వారి ఆచారమై ఉండెను. ఇంకా ముందు దివ్య ఖుర్ఆన్‌లో ఇలా చెప్పబడింది: *"మీరు ఎంత ప్రయత్నంచేసినా వారి (భార్యల) మధ్య న్యాయం చేయటం చాలా కష్టం అట్టి సమయంలో ఒకామెను పూర్తిగా ఉపేక్షించకండి."* (చూడండి **4:129**). ఈ విధంగా ఖుర్ఆన్‌లో స్త్రీలకు ఇవ్వబడినంత గౌరవం, రక్షణ, హక్కులు ఇతర మత గ్రంథాలలో పేర్కొనబడ లేదు. బానిసత్వాన్ని, బానిసత్వ వ్యాపారాన్ని నిర్మూలిస్తూ, కేవలం యుద్ధఖైదీలను తప్ప ఇతరులను బానిసలుగా ఉంచగూడదని కూడా ఖుర్ఆన్ **1400** సంవత్సరాల ముందు ఆదేశించింది. ముస్లింలు అయిన బానిస స్త్రీలతో వివాహమాడటాన్ని కూడా ప్రోత్సహించింది. చూడండి, **1400** సంవత్సరాలముందు ఇస్లాంలో మానవహక్కులు (Human Rights) మరియు స్త్రీల హక్కులు ఏవిధంగా రక్షింపబడ్డాయో!

4. చూడండి, **24:32**.

5. చూడండి, స.బు'ఖారీ, పు-3, హ. నం. **591**.

وَابْتَلُوا الْيَتٰمٰى حَتّٰىٓ اِذَا بَلَغُوا النِّكَاحَ ۚ فَاِنْ اٰنَسْتُمْ مِّنْهُمْ رُشْدًا فَادْفَعُوْٓا اِلَيْهِمْ اَمْوَالَهُمْ ۚ وَلَا تَاْكُلُوْهَآ اِسْرَافًا وَّبِدَارًا اَنْ يَّكْبَرُوْا ؕ وَمَنْ كَانَ غَنِيًّا فَلْيَسْتَعْفِفْ ۚ وَمَنْ كَانَ فَقِيْرًا فَلْيَاْكُلْ بِالْمَعْرُوْفِ ؕ فَاِذَا دَفَعْتُمْ اِلَيْهِمْ اَمْوَالَهُمْ فَاَشْهِدُوْا عَلَيْهِمْ ؕ وَكَفٰى بِاللّٰهِ حَسِيْبًا ۝٦

6. మరియు వివాహయోగ్యమైన వయస్సు వచ్చేవరకూ మీరు అనాథులను పరీక్షించండి, ఇక వారిలో మీకు యోగ్యత కనిపించినప్పుడు, వారి ఆస్తులను వారికి అప్పగించండి. మరియు వారు పెరిగి పెద్దవారు అవుతారనే తలంపుతో దానిని (వారి ఆస్తిని) త్వరపడి అపరిమితంగా తినకండి. మరియు అతడు (సంరక్షకుడు) సంపన్నుడైతే, వారి సొమ్ముకు దూరంగా ఉండాలి. కాని అతడు పేదవాడైతే, దాని నుండి ధర్మసమ్మతంగా తినాలి. ఇక వారి ఆస్తిని వారికి అప్పగించేటప్పుడు దానికి సాక్షులను పెట్టుకోండి. మరియు లెక్కతీసుకోవటానికి[6] అల్లాహ్ చాలు!

لِلرِّجَالِ نَصِيْبٌ مِّمَّا تَرَكَ الْوَالِدٰنِ وَالْاَقْرَبُوْنَ ۠ وَلِلنِّسَآءِ نَصِيْبٌ مِّمَّا تَرَكَ الْوَالِدٰنِ وَالْاَقْرَبُوْنَ مِمَّا قَلَّ مِنْهُ اَوْ كَثُرَ ؕ نَصِيْبًا مَّفْرُوْضًا ۝٧

7. పురుషులకు వారి తల్లిదండ్రులు మరియు దగ్గరి బంధువులు విడిచిపోయిన దానిలో (ఆస్తిలో) భాగం ఉంది మరియు స్త్రీలకు కూడా వారి తల్లిదండ్రులు మరియు దగ్గరి బంధువులు విడిచిపోయిన దానిలో భాగం ఉంది;[7] అది తక్కువైనాసరే, లేదా ఎక్కువైనాసరే. అది (అల్లాహ్) విధిగా నియమించిన భాగం.

وَاِذَا حَضَرَ الْقِسْمَةَ اُولُوا الْقُرْبٰى وَالْيَتٰمٰى وَالْمَسٰكِيْنُ فَارْزُقُوْهُمْ مِّنْهُ وَقُوْلُوْا لَهُمْ قَوْلًا مَّعْرُوْفًا ۝٨

8. మరియు (ఆస్తి) పంపకం జరిగే టప్పుడు ఇతరబంధువులు గానీ, అనాథులు గానీ, పేదవారు గానీఉంటే దానినుండివారికికూడా కొంత ఇవ్వండి[8]

---

6. అల్-'హసీబు(**41**): ***Reckoner,*** *పరిగణించేవాడు*. Taker of Accounts, Sufficer, or giver of what is sufficient. లెక్కతీసుకునేవాడు. అల్లాహ్ (సు.తా.) అత్యుత్తమ పేర్లలో ఒకటి. చూడండి, **4:86**.

7. ముందు వస్తుంది. స్త్రీలకు, పురుషులకు దొరికే బాగంలో సగంఆస్తి దొరుకుతుందని. దీనికి కారణం స్త్రీలపై ఎవ్వరినీ పెంచే బాధ్యతలేదు. ఆమె పోషణ, రక్షణ బాద్యత, ఆమె తండ్రి, భర్త, సోదరుని లేక కుమారునిపై ఉంది. చివరకు వీరంతా ఎవ్వరూ లేనపుడు ఇస్లామీయ ప్రభుత్వంపై ఉంటుంది. కాబట్టి ఖుర్ఆన్ చేసిన ఈపంపకంలో స్త్రీలకు ఎలాంటి అన్యాయం జరుగలేదు. మరొక విషయమేమిటంటే, దగ్గరి బంధువులు ఉన్నప్పుడు, దూరపు బంధువులు వారసత్వపు ఆస్తికి హక్కుదారులు కారు. దగ్గరి బంధువులు అంటే ప్రథమ శ్రేణికి చెందిన బంధువులు. (**1**) సంతానం, (**2**) తల్లిదండ్రులు, (**3**) భర్త లేక భార్యలు.

8. ఇక్కడ ఇతర బంధువులు అంటే వారసత్వానికి హక్కుదారులు కాని వారు. వారికి కూడా కొంత ఇవ్వాలి. ఆస్తిపరుడు తలుచుకుంటే, తన జీవితకాలంలో, తన ఆస్తిలో మూడోభాగం, వీలు ద్వారా అతని ఆస్తికి హక్కుదారులు కాని, ఇతర బంధువులకు గానీ, పేదలకు గానీ, పుణ్యకార్యాలకు గానీ

మరియు వారితో వాత్సల్యంగా మాట్లాడండి.

وَلۡيَخۡشَ ٱلَّذِينَ لَوۡ تَرَكُواْ مِنۡ خَلۡفِهِمۡ ذُرِّيَّةٗ ضِعَٰفًا خَافُواْ عَلَيۡهِمۡ فَلۡيَتَّقُواْ ٱللَّهَ وَلۡيَقُولُواْ قَوۡلٗا سَدِيدًا ٩

9. మరియు (పంపకం చేసేటప్పుడు, పంపకం చేసేవారు), ఒకవేళ తామే తమపిల్లలను నిస్సహాయులుగా విడిచిపోతే, ఏవిధంగా వారిని గురించి భయపడతారో, అదేవిధంగా భయపడాలి. వారు అల్లాహ్‌యందు భయభక్తులు కలిగిఉండి, యుక్తమైన మాటలనే పలకాలి.

إِنَّ ٱلَّذِينَ يَأۡكُلُونَ أَمۡوَٰلَ ٱلۡيَتَٰمَىٰ ظُلۡمًا إِنَّمَا يَأۡكُلُونَ فِي بُطُونِهِمۡ نَارٗاۖ وَسَيَصۡلَوۡنَ سَعِيرٗا ١٠

10. నిశ్చయంగా, అన్యాయంగా అనాథుల ఆస్తులను, తినేవారు వాస్తవానికి తమ పొట్టలను అగ్నితో నింపుకుంటున్నారు. మరియు వారు సమీపంలోనే భగభగమండే నరకాగ్నిలోకాల్చబడతారు.

يُوصِيكُمُ ٱللَّهُ فِيٓ أَوۡلَٰدِكُمۡۖ لِلذَّكَرِ مِثۡلُ حَظِّ ٱلۡأُنثَيَيۡنِۚ فَإِن كُنَّ نِسَآءٗ فَوۡقَ ٱثۡنَتَيۡنِ فَلَهُنَّ ثُلُثَا مَا تَرَكَۖ وَإِن كَانَتۡ وَٰحِدَةٗ فَلَهَا ٱلنِّصۡفُۚ وَلِأَبَوَيۡهِ لِكُلِّ وَٰحِدٖ مِّنۡهُمَا ٱلسُّدُسُ مِمَّا تَرَكَ إِن كَانَ لَهُۥ وَلَدٞۚ فَإِن لَّمۡ يَكُن لَّهُۥ وَلَدٞ وَوَرِثَهُۥٓ أَبَوَاهُ فَلِأُمِّهِ ٱلثُّلُثُۚ فَإِن كَانَ لَهُۥٓ إِخۡوَةٞ فَلِأُمِّهِ ٱلسُّدُسُۚ مِنۢ بَعۡدِ وَصِيَّةٖ يُوصِي بِهَآ أَوۡ دَيۡنٍۗ ءَابَآؤُكُمۡ وَأَبۡنَآؤُكُمۡ

11. మీ సంతాన వారసత్వాన్ని గురించి అల్లాహ్ మీకు ఈ విధంగా ఆదేశిస్తున్నాడు: ఒక పురుషుని (భాగం) ఇద్దరు స్త్రీల భాగాలకు సమానంగా ఉండాలి.[9] ఒకవేళ ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ స్త్రీ (సంతానం మాత్రమే) ఉంటే, వారికి విడిచిన ఆస్తిలో మూడింట రెండు భాగాలు ఉంటాయి. మరియు ఒకవేళ ఒకే ఆడపిల్ల ఉంటే అర్ధభాగానికి ఆమె హక్కుదారురాలు.[10] మరియు (మృతుడు) సంతానం కలవాడైతే, అతని తల్లిదండ్రులలో ప్రతిఒక్కరికీ విడిచిన ఆస్తిలో ఆరోభాగం లభిస్తుంది. ఒకవేళ అతనికి సంతానం లేకుంటే, అతని తల్లిదండ్రులు మాత్రమే

ఇవ్వవచ్చు. మూడో భాగం కంటే, ఎక్కువ వీలు ద్వారా ఇచ్చే హక్కు ఆస్తిపరునికి లేదు. ఆస్తికి హక్కుదారులైన వారికి ఆస్తి ఇవ్వకూడదని వీలు వ్రాసే అధికారం కూడా అతనికి షరీయత్‌లో లేదు. మూడవ భాగం ఆస్తి చాలా తక్కువ ఉంటే, ఇతరులకు ఇచ్చే అవసరం లేదు. తన ఆస్తిని పేరు కొరకు ఇతరులకు పంచి, హక్కుదారులైన తన దగ్గరి బంధువులను, పేదరికంలో ముంచటం తగినది కాదు (ఫ'త్హ్ అల్-ఖదీర్).

9. చిన్నవారైనా పెద్దవారైనా సంతానం అంతా వారసత్వానికి హక్కుదారులు. గర్భంలో ఉన్న సంతానం కూడా వారసత్వానికి హక్కుదారులు. అవిశ్వాసులైనసంతానం వారసత్వానికి హక్కు దారులు కారు. ఆడ మగ సంతానం ఉన్న పక్షంలో తల్లి దండ్రులకు ప్రతి ఒక్కరికి **1/6** . మిగతా **2/3** సంతానం కొరకు. భార్య లేక భర్త ఉంటే వారి హక్కు వారికిచ్చిన తరువాత మిగతాది సంతానం కొరకు.

10. ఒకవేళ ఒకే ఒక్క కుమారుడు ఉంటే, మొత్తం ఆస్తికి వారసుడు అవుతాడు. ఇతర వారసులు, అంటే తల్లి, తండ్రి, భార్య లేక భర్త ఉంటే, వారి హక్కు వారికిచ్చిన తరువాత మిగతా ఆస్తికి అతడు హక్కుదారుడు. మృతునికి ఒకే కుమార్తె ఉంటే, ఆమెకు **1/2** ఆస్తి, తల్లికి **1/6**, తండ్రికి **2/6**.

لَا تَدْرُونَ أَيُّهُمْ أَقْرَبُ لَكُمْ نَفْعًا ۚ فَرِيضَةً مِّنَ اللَّهِ ۗ إِنَّ اللَّهَ كَانَ عَلِيمًا حَكِيمًا ﴿١١﴾

వారసులుగా ఉంటే, అప్పుడు తల్లికి మూడోభాగం.[11] మృతునికి సోదర సోదరీ మణులు ఉంటే, తల్లికి ఆరోభాగం.[12] (ఈ సంపకమంతా) మృతుని అప్పులు తీర్చి, అతని వీలునామాపై అమలు జరిపిన తరువాతనే జరగాలి. మీ తల్లిదండ్రులు మరియు మీ సంతానంలో ప్రయోజనంరీత్యా మీకు ఎవరు ఎక్కువ సన్నిహితులో, మీకు తెలియదు. ఇది అల్లాహ్ నియమించిన విధానం. నిశ్చయంగా, అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు. (7/**8**)

وَلَكُمْ نِصْفُ مَا تَرَكَ أَزْوَاجُكُمْ إِن لَّمْ يَكُن لَّهُنَّ وَلَدٌ ۚ فَإِن كَانَ لَهُنَّ وَلَدٌ فَلَكُمُ الرُّبُعُ مِمَّا تَرَكْنَ ۚ مِن بَعْدِ وَصِيَّةٍ يُوصِينَ بِهَا أَوْ دَيْنٍ ۚ وَلَهُنَّ الرُّبُعُ مِمَّا تَرَكْتُمْ إِن لَّمْ يَكُن لَّكُمْ وَلَدٌ ۚ فَإِن كَانَ لَكُمْ وَلَدٌ فَلَهُنَّ الثُّمُنُ مِمَّا تَرَكْتُم ۚ مِّن بَعْدِ وَصِيَّةٍ

12. * మరియు మీ భార్యలకు సంతానం లేనిపక్షంలో,[13] వారు విడిచిపోయినదానిలో మీకు అర్ధ భాగం. కాని ఒకవేళ వారికి సంతానం ఉంటే, వారు విడిచిపోయినదానిలో నాలుగో భాగం మీది. (ఇదంతా) వారు వ్రాసిపోయిన వీలునామాపై అమలుజరిపి, వారి అప్పులుతీర్చిన తరువాత.[14] మరియు మీకు సంతానం లేనిపక్షంలో మీరు విడిచి పోయిన దానిలో వారికి (మీ భార్యలకు) నాలుగో భాగం. కాని ఒకవేళ మీకు సంతానం

---

11. మృతునికి సంతానం లేకుండా మరియు కుమారుని(ల) ఆడమగ సంతానం కూడా లేకుండా తల్లిదండ్రులు తప్ప మరొక వారసుడు లేని పక్షంలో మూడింట రెండు వంతుల ఆస్తి (**2/3**) తండ్రికి లభిస్తుంది మరియు తల్లికి **1/3** భాగం. మృత స్త్రీకి భర్త ఉంటే, లేక మృత పురుషునికి భార్య ఉంటే వారి హక్కు వారికి ఇచ్చిన తరువాత మిగతా ఆస్తిలో తండ్రి **2/3** భాగానికి మరియు తల్లి **1/3** భాగానికి హక్కుదారులు.

12. మృతునికి తల్లి తండ్రి మరియు సోదర సోదరీలు, ఉన్న పక్షంలో తల్లికి **1/6** భాగం, తండ్రికి **5/6** భాగం ఇవ్వబడుతోంది ఎందుకంటే అతని భాధ్యతలు అధికమౌతాయి. మృతుని తండ్రి బ్రతికి ఉంటే అతని సోదర సోదరీమణులకు అతని ఆస్తిలో భాగంలేదు. సోదర సోదరీలు ఏ రకపు వారైనా సరే, అంటే: **1**.సొంత - 'ఐని (ఒకే తండ్రి-తల్లి), **2**. సవతి లేక మారు 'అల్లాతి, (ఒకే తండ్రి, తల్లులు వేరు), **3**. అర్ధ - అ'ఖ్యాఫి (ఒకే తల్లి, తండ్రులు వేరు). సంతానం మరియు తండ్రి లేని పక్షంలో, ఒకే సోదరుడు లేక ఒకే సోదరి మాత్రమే ఉంటే తల్లి భాగం **1/3**. (ఇబ్నె-కసీ'ర్).

13. మృతుని కొడుకు(లు) చనిపోయిన పక్షంలో, కొడుకు(ల) సంతానం (మనుమళ్ళు, మనుమరాళ్ళు) వారసులుగా పరిగణించబడాలి, (ఇజ్మా'అ, ఇబ్నె కసీ'ర్ మరియు ఫ'త్హ్ అల్-ఖదీర్).

14. మొదట అప్పులు తీర్చి, తరువాత వీలునామాపై అమలు పరచాలి. ఆ తరువాత మిగిలిన ఆస్తిని వారసులలో పంచాలి. వీలునామా మూడవవంతు కంటే ఎక్కువ ఆస్తికి చేయగూడదు. ('స. బు'ఖారీ మరియు 'స. ముస్లిం).

تُوصُونَ بِهَا أَوْ دَيْنٍ ۗ وَإِن كَانَ رَجُلٌ يُورَثُ كَلَالَةً
أَوِ امْرَأَةٌ وَلَهُ أَخٌ أَوْ أُخْتٌ فَلِكُلِّ وَاحِدٍ مِّنْهُمَا
السُّدُسُ ۚ فَإِن كَانُوا أَكْثَرَ مِن ذَٰلِكَ فَهُمْ شُرَكَاءُ فِي
الثُّلُثِ ۚ مِن بَعْدِ وَصِيَّةٍ يُوصَىٰ بِهَا أَوْ دَيْنٍ غَيْرَ
مُضَارٍّ ۚ وَصِيَّةً مِّنَ اللَّهِ ۗ وَاللَّهُ عَلِيمٌ حَلِيمٌ ﴿١٢﴾

ఉంటే, మీరు విడిచినదానిలో వారికి ఎనిమిదో భాగం.[15] ఇదంతా మీరు వ్రాసిన వీలునామాపై అమలు జరిగి, మీ అప్పులు తీర్చిన తరువాత. మరియు ఒకవేళ మరణించిన పురుషుడు లేక స్త్రీ కలాల అయి (తండ్రి, కొడుకు లేక మనమడు లేకుండా) ఒక సోదరుడు మరియు ఒక సోదరి మాత్రమే ఉంటే, వారిలో ప్రతి ఒక్కరికీ ఆరోభాగం. కాని ఒకవేళ వారు (సోదర సోదరీమణులు) ఇద్దరి కంటే ఎక్కువ ఉంటే, వారంతా మూడో భాగానికి వారసులవుతారు.[16] ఇదంతా మృతుడు వ్రాసిన వీలునామాపై అమలు జరిగి అప్పులు తీర్చిన తరువాత, ఎవ్వరికీ నష్టం కలుగజేయకుండా జరగాలి.[17] ఇది అల్లాహ్ నుండి వచ్చిన ఆదేశం. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, సహనశీలుడు (శాంత స్వభావుడు).

تِلْكَ حُدُودُ اللَّهِ ۚ وَمَن يُطِعِ اللَّهَ وَرَسُولَهُ
يُدْخِلْهُ جَنَّاتٍ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ
خَالِدِينَ فِيهَا ۚ وَذَٰلِكَ الْفَوْزُ الْعَظِيمُ ﴿١٣﴾

13. ఇవి అల్లాహ్ (విధించిన) హద్దులు. ఎవరైతే అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు విధేయులై ఉంటారో, వారిని ఆయన క్రింద సెల యేళ్ళు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింప జేస్తాడు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు. మరియు ఇదే గొప్పసాఫల్యం (విజయం).

---

15. భార్య ఒక్కతే ఉన్నా! లేక ఒకరికంటే ఎక్కువమంది భార్యలు ఉన్నా, సంతానం ఉంటే, వారంతా కలిసి ఎనిమిదవ భాగానికి భాగస్వాములు. సంతానం లేకుంటే నాలుగవ భాగానికి. ఈ ఎనిమి దో భాగాన్ని లేక నాలుగవ భాగాన్ని భార్యలందరికీ సమానంగా పంచాలి. (ఇజ్మా'అ, ఫ'త్హ్ అల్-ఖదీర్).

16. ఇక్కడ ఇజ్మా'అ (ధర్మవేత్తల ఏకాభిప్రాయం) ఏమిటంటే, ఈ పంపకం కేవలం అర్ధ సోదర సోదరీమణులు అంటే, కేవలం తల్లి తరఫునుండి మృతునికి బంధువులైన అర్ధ సోదర సోదరీమణులకు అంటే, ఒకేతల్లి వేర్వేరు తండ్రులున్న వారికి వర్తిస్తుంది. ఇక సొంత సోదర సోదరీ మణులు మరియు సవతి సోదర సోదరీ మణులకు వర్తించే ఆజ్ఞ ఇదే సూరహ్‌లో చివరి ఆయత్ **4:176**లో ఉంది. అంటే అక్కడ సోదరుని భాగం ఇద్దరు సోదరీమణుల భాగానికి సమానంగా ఉండాలి. తండ్రి బ్రతికి ఉంటే మృతుని సోదర సోదరీలు అతని ఆస్తికి హక్కుదారులు కారు. మరోవిశేషం ఏమిటంటే, అర్ధ సోదర సోదరీమణులు నస్ల్ కారు (అంటే ఒకే తల్లి, కానీ వేర్వేరు తండ్రులున్నవారు). కాబట్టి వారికి ఆడమగ అందరికీ సమాన భాగం ఇవ్వబడుతోంది. వివరాలకు ధర్మవేత్తలను సంప్రదించండి.

17. ఒకవేళ మృతుడు తన భార్యకు మహ్ర్ చెల్లించకుండానే మరణిస్తే, ఆ మహ్ర్ కూడా అప్పుగా భావించి చెల్లించాలి. భార్య, ఆస్తి హక్కు ఈ మహ్ర్, చెల్లించిన తర్వాతనే ఉంటుంది.

14. మరియు ఎవడైతే, అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు అవిధేయుడై, ఆయన నియమాలను ఉల్లంఘిస్తాడో! అలాంటి వాడు నరకాగ్నిలోకి త్రోయబడతాడు, అందులో అతడు శాశ్వతంగా ఉంటాడు. మరియు అతడికి అవమానకరమైన శిక్ష ఉంటుంది.

وَمَنْ يَّعْصِ اللّٰهَ وَرَسُوْلَهٗ وَيَتَعَدَّ حُدُوْدَهٗ يُدْخِلْهُ نَارًا خَالِدًا فِيْهَا ۪ وَلَهٗ عَذَابٌ مُّهِيْنٌ ﴿١٤﴾

15. మరియు మీ స్త్రీలలో ఎవరైనా వ్యభిచారానికి పాల్పడితే, వారికి వ్యతిరేకంగా, మీలోనుండి నలుగురి సాక్ష్యం తీసుకోండి. వారు (నలుగురు) సాక్ష్యమిస్తే, వారు మరణించే వరకైనా, లేదా వారి కొరకు అల్లాహ్ ఏదైనా మార్గం చూపించేవరకైనా, వారిని ఇండ్లలో నిర్బంధించండి.[18]

وَالّٰتِيْ يَاْتِيْنَ الْفَاحِشَةَ مِنْ نِّسَآئِكُمْ فَاسْتَشْهِدُوْا عَلَيْهِنَّ اَرْبَعَةً مِّنْكُمْ ۚ فَاِنْ شَهِدُوْا فَاَمْسِكُوْهُنَّ فِي الْبُيُوْتِ حَتّٰى يَتَوَفّٰهُنَّ الْمَوْتُ اَوْ يَجْعَلَ اللّٰهُ لَهُنَّ سَبِيْلًا ﴿١٥﴾

16. మరియు మీలో ఏ ఇద్దరూ (స్త్రీలుగానీ, పురుషులుగానీ) దీనికి (వ్యభిచారానికి) పాల్పడితే వారిద్దరినీ శిక్షించండి. వారు పశ్చాత్తాపపడి తమ ప్రవర్తనను సవరించుకుంటే వారిని విడిచిపెట్టండి. నిశ్చయంగా, అల్లాహ్‌యే పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడు, అపార కరుణాప్రదాత.[19]

وَالَّذٰنِ يَاْتِيٰنِهَا مِنْكُمْ فَاٰذُوْهُمَا ۚ فَاِنْ تَابَا وَاَصْلَحَا فَاَعْرِضُوْا عَنْهُمَا ؕ اِنَّ اللّٰهَ كَانَ تَوَّابًا رَّحِيْمًا ﴿١٦﴾

17. నిశ్చయంగా పశ్చాత్తాపాన్ని అంగీకరించటం అల్లాహ్‌కే చెందినది. ఎవరైతే అజ్ఞానంవల్లపాపంచేసి వెనువెంటనే పశ్చాత్తాపపడతారో! అలాంటి వారి పశ్చాత్తాపాన్ని అల్లాహ్ స్వీకరిస్తాడు. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహావివేచనాపరుడు.

اِنَّمَا التَّوْبَةُ عَلَى اللّٰهِ لِلَّذِيْنَ يَعْمَلُوْنَ السُّوْٓءَ بِجَهَالَةٍ ثُمَّ يَتُوْبُوْنَ مِنْ قَرِيْبٍ فَاُولٰٓئِكَ يَتُوْبُ اللّٰهُ عَلَيْهِمْ ؕ وَكَانَ اللّٰهُ عَلِيْمًا حَكِيْمًا ﴿١٧﴾

---

18. ఇది ము'హమ్మద్ ('స'అస), ప్రవక్తగా ఎన్నుకోబడిన మొదటి రోజులలో ఇవ్వబడిన అల్లాహ్ (సు.తా.) ఆజ్ఞ. ఆ తరువాత సూరహ్ అన్నూర్ (**24:2**)లో, అల్లాహుతా'ఆలా తన ఆదేశాన్ని వివరంగా అవతరింపజేశాడు. ఇంకా చూడండి, **4:25**.

19. ఇది వ్యభిచార నేరానికి సంబంధించిన తొలి ఆదేశం. చూడండి, **24:2** మరియు **4:25**. స్త్రీ పురుషుల లైంగిక సంబంధాలే కాక, స్త్రీ స్త్రీ, లేక పురుష పురుష లైంగిక సంబంధాలు కూడా శిక్షింపదగినవే!

وَلَيْسَتِ التَّوْبَةُ لِلَّذِيْنَ يَعْمَلُوْنَ السَّيِّاٰتِ ۚ حَتّٰٓى اِذَا حَضَرَ اَحَدَهُمُ الْمَوْتُ قَالَ اِنِّيْ تُبْتُ الْـٰٔنَ وَلَا الَّذِيْنَ يَمُوْتُوْنَ وَهُمْ كُفَّارٌ ؕ اُولٰٓئِكَ اَعْتَدْنَا لَهُمْ عَذَابًا اَلِيْمًا ﴿١٨﴾

18. మరియు వారిలో ఒకడు, మరణం ఆసన్నమయ్యే వరకూ పాపకార్యాలు చేస్తూవుండి: "ఇప్పుడు నేను పశ్చాత్తాపపడుతున్నాను!" అని అంటే అలాంటివారి పశ్చాత్తాపం మరియు మరణించేవరకు సత్యతిరస్కారులుగా ఉన్న వారి (పశ్చాత్తాపం) స్వీకరించబడవు.[20] అలాంటి వారి కొరకు మేము బాధాకరమైన శిక్షను సిద్ధపరచి ఉంచాము.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا يَحِلُّ لَكُمْ اَنْ تَرِثُوا النِّسَآءَ كَرْهًا ؕ وَلَا تَعْضُلُوْهُنَّ لِتَذْهَبُوْا بِبَعْضِ مَآ اٰتَيْتُمُوْهُنَّ اِلَّآ اَنْ يَّاْتِيْنَ بِفَاحِشَةٍ مُّبَيِّنَةٍ ۚ وَعَاشِرُوْهُنَّ بِالْمَعْرُوْفِ ۚ فَاِنْ كَرِهْتُمُوْهُنَّ فَعَسٰٓى اَنْ تَكْرَهُوْا شَيْـًٔا وَّيَجْعَلَ اللّٰهُ فِيْهِ خَيْرًا كَثِيْرًا ﴿١٩﴾

19. ఓ విశ్వాసులారా! మీరు బలవంతంగా స్త్రీలకు వారసులు కావటం మీకు ధర్మ సమ్మతం కాదు. మరియు మీరు వారికిచ్చిన దాని (మహ్ర్) నుండి కొంత తీసుకోవటానికి వారిని ఇబ్బందిలో పెట్టకండి, వారు నిస్సందేహంగా వ్యభిచారానికి పాల్పడితే తప్ప.[21] మరియు మీరు వారితో గౌరవంతో సహవాసంచేయండి. ఒకవేళ మీకు వారు నచ్చక పోతే! బహుశా మీకు ఒక విషయం నచ్చక పోవచ్చు, కాని అందులోనే అల్లాహ్ ఎంతో మేలు ఉంచి ఉండవచ్చు!

وَاِنْ اَرَدْتُّمُ اسْتِبْدَالَ زَوْجٍ مَّكَانَ زَوْجٍ ۙ وَّاٰتَيْتُمْ اِحْدٰىهُنَّ قِنْطَارًا فَلَا تَاْخُذُوْا مِنْهُ شَيْـًٔا ؕ اَتَاْخُذُوْنَهٗ بُهْتَانًا وَّاِثْمًا مُّبِيْنًا ﴿٢٠﴾

20. మరియు ఒకవేళ మీరు ఒక భార్యను విడనాడి వేరొకామెను పెండ్లిచేసుకోవాలని సంకల్పించుకుంటే! మరియు మీరు ఆమెకు ఒక పెద్ద ధనరాశిని ఇచ్చిఉన్నాసరే, దానినుండి ఏ మాత్రం తిరిగి తీసుకోకండి. ఏమీ? ఆమెపై అపనిందమోపి, ఘోరపాపానికి పాల్పడి, దాన్ని తిరిగి తీసుకుంటారా?

وَكَيْفَ تَاْخُذُوْنَهٗ وَقَدْ اَفْضٰى بَعْضُكُمْ اِلٰى بَعْضٍ وَّاَخَذْنَ مِنْكُمْ مِّيْثَاقًا غَلِيْظًا ﴿٢١﴾

21. మరియు మీరు పరస్పరం దాంపత్య సుఖం అనుభవించిన తరువాత, వారు మీ నుండి గట్టి వాగ్దానం తీసుకున్న తరువాత, మీరు దానిని (మహ్రాను) ఎలా తిరిగి తీసుకోగలరు?

---

20. దీని అర్థం ఏమిటంటే, మరణసమయం ఆసన్నమైనప్పుడు చేసే పశ్చాత్తాపం మరియు అవిశ్వాసుని విశ్వాసం అంగీకరించబడవు. చూడండి, **3:90- 91**.

21. చూడండి, **2:229**.

وَلَا تَنكِحُوا مَا نَكَحَ آبَاؤُكُم مِّنَ النِّسَاءِ إِلَّا مَا قَدْ سَلَفَ ۚ إِنَّهُ كَانَ فَاحِشَةً وَمَقْتًا وَسَاءَ سَبِيلًا ﴿٢٢﴾

22. మీ తండ్రులు వివాహమాడిన స్త్రీలను మీరు వివాహమాడకండి. ఇంతకుపూర్వం జరిగిందేదో జరిగిపోయింది. నిశ్చయంగా, ఇది అసభ్యకరమైనది (సిగ్గుమాలినది), జుగుప్సా కరమైనది మరియు చెడుమార్గము.

حُرِّمَتْ عَلَيْكُمْ أُمَّهَاتُكُمْ وَبَنَاتُكُمْ وَأَخَوَاتُكُمْ وَعَمَّاتُكُمْ

23. మీకు ఈ స్త్రీలు నిషేధింపబడ్డారు.[22]

---

22. ఏ స్త్రీలతో వివాహం నిషిద్ధం ('హరామ్) ఉందో, వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి: అందులో ఏడుగురు రక్త సంబంధీకులు (నసబ్), ఏడుగురు పాలసంబంధీకులు (రదా'ఈ), మరియు నలుగురు వివాహ సంబంధీకులు. వీరే గాక, ఒక స్త్రీ మరియు ఆమె తండ్రి సోదరిని లేక ఆమె తల్లి సోదరిని ఒకే సారి నికాహ్‌లో ఉంచుకోరాదు.

(**1**) రక్త సంబంధీకులు -**7:** తల్లులు, కుమార్తెలు, సోదరీమణులు, తండ్రి సోదరీమణులు, తల్లి సోదరీ మణులు, సోదరుల కుమార్తెలు మరియు సోదరీమణుల కుమార్తెలు.

(**2**) పాల సంబంధీకులు -**7:** పాలు త్రాగిన తల్లులు, పాల కుమార్తెలు, తోటిపాలు త్రాగిన సోదరీమణులు, పాలతండ్రి సోదరీమణులు, పాలతల్లి సోదరీమణులు, పాలసోదరుల కుమార్తెలు, పాలసోదరీమణుల కుమార్తెలు.

(**3**) వివాహ సంబంధీకులు - **4:** భార్యతల్లి, సహవాసంచేసిన భార్య మునుపటి భర్తల కుమార్తెలు (రబాయిబ్), మునుపటి భర్తల కుమారుల భార్యలు మరియు ఇద్దరు సోదరీ మణులను ఒకేసారి వివాహబంధంలో తీసుకోవటం. ఇంతే గాక తండ్రి భార్యలు. 'హదీస్' ప్రకారం భార్య వివాహ బంధంలో ఉన్నంత వరకు ఆమె తండ్రి సోదరీమణులు, ఆమె తల్లి సోదరీమణులు. సోదరుల కుమార్తెలు మరియు సోదరీమణుల కుమార్తెలు.

I. మొదటి విభాగపు వివరాలు / రక్త సంబంధీకుల నిషేధాలు:

(**1**) తల్లులు అంటే: తల్లులే గాక, తల్లుల తల్లులు (అమ్మమ్మలు), తల్లి నాయనమ్మలు మరియు తండ్రి తల్లులు, తాతతల్లులు, ముత్తాతతల్లులు మరియు వారి పూర్వీకులు.

(**2**) కుమార్తెలు అంటే: కుమార్తెలే గాక, కుమారులకుమార్తెలు, కుమార్తెలకుమార్తెలు మరియు వారి (కుమారుల మరియు కుమార్తెల) కుమార్తెలకుమార్తెలు మరియు వారి సంతానపుసంతానం కూడా. వ్యభిచారం ('జినా) వల్ల (వివాహబంధం లేకుండా) పుట్టిన ఆడపిల్ల "కూతురు" అని ఇమామ్ షాఫయి (ర'హ్మ.) తప్ప, ఇతర ముగ్గురు ఇమాములూ (ర.'అలైహిమ్) అంగీకరించారు కాబట్టి ఆమెతో వివాహం హరాం అన్నారు. "అతనికి ఆమె షర'ఈ కూతురు కాదు కాబట్టి ఆస్తికి వారసురాలు కాజాలదు," అని ఇమామ్ షాఫ'ఈ (ర'హ్మ.) అంటారు, (ఇబ్నె-కసీ'ర్).

(**3**) సోదరీమణులు: అంటే, **1**. సొంత - 'ఐని (ఒకేతండ్రి-తల్లి), **2**. సవతి - 'అల్లాతి (ఒకే తండ్రి), **3**. అర్ధ - అ'ఖ్యాఫి (ఒకే తల్లి) నుండి గానీ కావచ్చు.

(**4**) తండ్రి సోదరీమణులు: తండ్రి యొక్క స్త్రీ సంబంధీకులు అంటే, తండ్రితండ్రి (తాత), మరియు తల్లితండ్రు (తాత)ల యొక్క మూడురకాల సోదరీమణులు కూడా అన్నమాట. మూడురకాలు అంటే - సొంత (ఒకే తండ్రి తల్లి), సవతి (ఒకే తండ్రి), లేక అర్ధ (ఒకే తల్లి).

(**5**) తల్లి సోదరీమణులు: తల్లి యొక్క స్త్రీ సంబంధీకులు అంటే ఆమె తల్లితల్లి, ఆమె తండ్రితల్లి మరియు వారి మూడురకాల సోదరీమణులు అన్నమాట.

(**6**) సోదరుల కుమార్తెలలో కూడా మూడు రకాల సోదరుల కుమార్తెలున్నారు.

وَخٰلٰتُكُمْ وَبَنٰتُ الْاَخِ وَبَنٰتُ الْاُخْتِ وَاُمَّهٰتُكُمُ الّٰتِىْٓ
اَرْضَعْنَكُمْ وَاَخَوٰتُكُمْ مِّنَ الرَّضَاعَةِ وَاُمَّهٰتُ
نِسَآئِكُمْ وَرَبَآئِبُكُمُ الّٰتِىْ فِىْ حُجُوْرِكُمْ مِّنْ نِّسَآئِكُمُ
الّٰتِىْ دَخَلْتُمْ بِهِنَّ فَاِنْ لَّمْ تَكُوْنُوْا دَخَلْتُمْ بِهِنَّ
فَلَا جُنَاحَ عَلَيْكُمْ وَحَلَآئِلُ اَبْنَآئِكُمُ الَّذِيْنَ مِنْ
اَصْلَابِكُمْ وَاَنْ تَجْمَعُوْا بَيْنَ الْاُخْتَيْنِ اِلَّا مَا قَدْ
سَلَفَ اِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ﴿٢٣﴾

మీ తల్లులు, మీ కుమార్తెలు, మీ సోదరీమణులు, మీ మేనత్తలు, మీ తల్లిసోదరీమణులు (పినతల్లులు), మీసోదరుల కుమార్తెలు, మీ సోదరీ మణులకుమార్తెలు, మీకుపాలిచ్చిన తల్లులు (దాదులు), మీతోపాటుపాలుత్రాగిన సోదరీమణులు, మీ భార్యలతల్లులు; మీ సంరక్షణలో ఉన్న మీ భార్యల కుమార్తెలు - ఏ భార్యలతోనైతే మీరు సంభోగించారో - కాని మీరు వారితో సంభోగించక ముందు (వారికి విడాకులిచ్చి వారి కూతుళ్ళను పెండ్లాడితే) తప్పులేదు; మీవెన్నునుండిపుట్టిన మీకుమారుల భార్యలు మరియు ఏకకాలంలో అక్కాచెల్లెళ్ళను ఇద్దరినీ చేర్చటం (భార్యలుగా చేసుకోవటం నిషిద్ధం); కాని ఇంతకు పూర్వం జరిగిందేదో జరిగిపోయింది. నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

---

(7) సోదరీమణుల కుమార్తెలలో - కూడ మూడు రకాల సోదరీమణుల కుమార్తెలున్నారు.
II. రెండవ విభాగపు వివరాలు /పాల సంబంధీకుల నిషేధాలు:
* పాలతల్లి అంటే రెండు సంవత్సరాల వయస్సు లోపల నీవు పాలు త్రాగిన స్త్రీ.
* పాల సోదరి అంటే ఆ స్త్రీ, ఎవరికైతే నీ స్వంతతల్లి, లేక పాలతల్లి, పాలు త్రాపిందో పాలు త్రాపింది నీతోపాటు గానీ, నీకు ముందు గానీ, లేక తరువాత గానీ కావచ్చు! లేక ఏ స్త్రీయొక్క స్వంత లేక పాల తల్లి నీకు పాలిచ్చిందో, అది ఒకే సమయంలో కానీ లేక వేరే సమయాలలోగానీ కావచ్చు!
* పాలు త్రాగటం వలన కూడా రక్త సంబంధీకులలో ఏ ఏ సంబంధీకులు హరామ్ అవుతారో అలాంటి వారంతా హరాం. వివరాలు ఈ విధంగా ఉన్నాయి: పాలిచ్చిన తల్లియొక్క సొంత మరియు పాలు త్రాగిన పిల్లలందరూ పాలుత్రాగిన వాడియొక్క సోదరసోదరీలు. ఆమెభర్త వాడి తండ్రిలాంటి వాడు, ఆమెభర్త సోదరీమణులు, ఆమె చెల్లెళ్ళు, ఆమెభర్తసోదరులు మొదలైన వారందరితో వాడి సంబంధం - వివాహ విషయంలో - రక్త సంబంధీకులతో మాదిరిగానే పరిగణించబడాలి.
* కానీ పాలు త్రాగిన శిశువు యొక్క రక్త సంబంధీకులైన సోదర సోదరీమణులు, పాలుత్రాపిన తల్లి రక్తసంబంధీకులకు - ఆ శిశువుకు పాలు త్రాపినందువల్ల - హరాం కారు.
III . మూడవ విభాగపు వివరాలు (వివాహ సంబంధీకులు): భార్య తల్లి, భార్య అమ్మమ్మ, భార్య నాయనమ్మ. ఒక స్త్రీతో నికాహ్ చేసుకొని, సంభోగించకుండా విడాకులిచ్చినా కూడా ఆమె తల్లితో వివాహం నిషిద్ధం. కాని ఒక స్త్రీతో వివాహం చేసుకొని, ఆమెతో సంభోగం చేయక ముందే విడాకులిస్తే, ఆమె కుమార్తెతో నికాహ్ చేసుకోవడం ధర్మసమ్మతమే, (ఫత్హ్ అల్-ఖదీర్). ఇంకా వివరాలకు చూడండి, ఫత్హ్ అల్-ఖదీర్, లేదా షరీ'అత్ వేత్తలను సంప్రదించండి.